తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఆంధ్ర ప్రదేశ్

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 186 విజయవాడ సంపాదకులు బి.అనిల్ కుమార్ 28-నవంబర్ 2024 పేజీలు : 16 వెల రూ.6/

## ఎగువ సభలో
# మెగా చాన్స్



- మూడు స్థానాల భర్తీకి కసరత్తు షురూ
- టీడీపీ రెండు.. జనసేనకు ఒక స్థానం
- పసుపు కోటలో ఆశావహుల ఆనందం
- గల్లాకు, బీద మస్తాన్‌కే ప్రాధాన్యం
- ఒక సీటుపై ఢిల్లీ పెద్దల కర్చీఫ్
- జనసేనలో మెగా బ్రదర్‌కే అవకాశం


### కాదుకూడదంటే సానా సతీష్ రెడీ

వైనాట్ 175 నినాదంతో పొలికేక పెట్టిన వైసీపీ అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హెూదా కూడా దక్కలేదు. అవమానంతో వైసీపీ అధినేత సభనే బహిష్కరించారు. ఇదంతా ముందే ఊహించిన మాజీ మంత్రి రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య తమ రాజ్యసభ స్థానాలకు రాజీనామా చేశారు. -మిగతా2లో



## 'మోదీ జీ మీరు నిజంగా దేశానికి స్ఫూర్తిదాయకం' .. జనసేనాని ప్రశంసల వర్షం..

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. మోదీకి పని పట్ల నిబద్ధత, భారతదేశం పట్ల ప్రేమ నిజంగా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. 2లో



## మరో ఫార్మా కంపెనీలో ప్రమాదం.. సీఎం చంద్రబాబు ఆరా

అమరావతి: అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలో నిన్న(మంగళవారం) అర్ధరాత్రి ప్రమాదం జరిగింది. ఠాగూర్ లేబొరేటరీస్‌లో విషవాయువు లీక్ అవడంతో ఒడిశా కార్మికుడు మృతి చెందగా, మరో 9 మందికి అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.


## అదానీని కేంద్ర ప్రభుత్వమే కాపాడుతోంది: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : సౌర విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి అదానీ లేదా, అదానీ గ్రూపు వ్యక్తులు భారతీయ అధికారులకు ముడుపులు ముట్టజెప్పారని అమెరికా కోర్టులో కేసు నమోదైంది. ఈ వ్యవహారం ప్రస్తుతం పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రంపై విరుచుకుపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'అదానీ విషయం బయటకు వచ్చినా.. ఆయననెందుకు అరెస్టు చేయలేదు. -మిగతా2లో




**అక్షరవిజేత,శ్రీకాకుళం బ్యూరో:**
పలాస నియోజకవర్గంలో నూతన ఎయిర్‌పోర్ట్ ఖాయమని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే రెండుచోట్ల స్థలాన్ని పరిశీలించి ఎయిర్ పోర్ట్ అథార్టీకి ప్రాథమికంగా నివేదికను అందజేశారు. ఈ మేరకు రెండు రోజులపాటు అధికారుల బృందం పర్యటించి పరిశీలిస్తోంది. ఈ మేరకు గురువారం కేంద్ర బృందానికి ఆర్డీవో స్థలాలను చూపించారు. ఇప్పటికే ప్రభుత్వం నిధులు విడుదల చేయడం తెలిసిందే. -మిగతా2లో



# వైసీపీలో జంపింగ్స్ ఆగేదెన్నడు

**అక్షరవిజేత,విజయవాడ బ్యూరో:**
ఎన్నికల్లో పరాజయం తర్వాత ఏ పార్టీకి అయినా సమస్యలు వస్తాయి. కొంత మంది నేతలు వెళ్లిపోతారు. అయితే వారికి భవిష్యత్ పై ఆశలు కల్పించి పార్టీ మారకుండా చేసుకునేలా ఆ పార్టీ పెద్దలు ప్రయత్నించాల్సి ఉంది. వైఎస్ఆర్‌సీపీకి ఎమ్మెల్సీలు వరుసగా రాజీనామా చేస్తున్నా వారికి సర్ది చెప్పేందుకు పెద్దగా ఎవరూ ప్రయత్నించడం లేదు. 2లో

# ‘మోదీ జీ మీరు నిజంగా దేశానికి స్ఫూర్తిదాయకం’ .. జనసేనాని ప్రశంసల వర్షం..

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. మోదీకి పని పట్ల నిబద్ధత, భారతదేశం పట్ల ప్రేమ నిజంగా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ‘మోదీ జీ మీరు నిజంగా దేశానికి స్ఫూర్తిదాయకం’ .. జనసేనాని ప్రశంసల వర్షం..

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. “మోదీ గారు నాపైచూపే అభిమానం, ఆప్యాయత ఎంతో విలులైనది. పార్లమెంటు సమావేశాల మధ్య తన విలువైన సమయాన్ని నా కోసం వెచ్చించారు. గాంధీనగర్‌లో నా మొదటి సమావేశం నుంచి ఈ సమావేశం వరకు, మోదీకి పని పట్ల నిబద్ధత, భారతదేశం పట్ల ప్రేమ నిజంగా స్ఫూర్తిదాయకం” అని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పవన్ కల్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పలాసలో భూ సేకరణ రగడ

**అక్షరవిజేత,శ్రీకాకుళం బ్యూరో:**

పలాస నియోజకవర్గంలో నూతన ఎయిర్‌పోర్ట్ ఖాయమని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే రెండుచోట్ల స్థలాన్ని పరిశీలించి ఎయిర్ పోర్ట్ అథార్టీకి ప్రాథమికంగా నివేదికను అందజేశారు. ఈ మేరకు రెండు రోజులపాటు అధికారుల బృందం పర్యటించి పరిశీలిస్తోంది. ఈ మేరకు గురువారం కేంద్ర బృందానికి ఆర్డీవో స్థలాలను చూపించారు. ఇప్పటికే ప్రభుత్వం నిధులు విడుదల చేయడం తెలిసిందే. ఈ మేరకు ఎయిర్పోర్టుకు చెందిన బృందం రావడంతో పలాస ఆర్డీవో జి. వెంకటేశ్వరరావు ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే గుర్తించిన స్థలాలను పరిశీలించారు. ఎయిర్ పోర్టుకు 1383.71 ఎకరాల విస్తీర్ణం అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో 295.12 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, రైతుల నుంచి 1088.58 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంటుందని రెవెన్యూ అధికారులు ఎయిర్ పోర్ట్ అధికారులకు వివరించారు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. మందస మండలంలో బిడిమి, బేతాళపురం, టి. గంగువాడ, వజ్రపుకొత్తూరు మండలంలోని చీపురపల్లి, మెట్టూరు ప్రాంతాలను ఎయిర్ పోర్ట్ అధికారులు సందర్శించి క్షేత్ర స్థాయిలో మట్టి, సముద్రతీరం, జాతీయ రహదారి ఇతరత్రా అంశాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ ప్రాంతంతో పాటు రాష్ట్రంలో మరో ఐదుచోట్ల ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి తగిన సూచనలు ఇచ్చారని అధికారులు స్థానికులతో ముచ్చటించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి గల అవకాశాలను పరిశీలించిన బృందం రెవెన్యూ అధికారులతో చర్చించారు. జియాలజిస్టులు కూడా ఈ బృందంతో పాటు ఉన్నారు. ఈ మినీ ఎయిర్ పోర్టు నిర్మాణంతో ఉద్దానం ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మూలపేట పోర్టు నిర్మాణం, ఇటు ఎయిర్ పోర్టు పూర్తి చేస్తే ఆంధ్రా– ఒడిశా సరిహద్దులో గల ఉద్దానం ప్రాంతం రూపురేఖలు మారనున్నాయి. తద్వారా స్థానికుల తలరాత మారే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్పోర్టు సన్నాహాల్లో మహర్దశ పట్టనుందని ఆర్డీవో వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో ఇదివరకే నిర్ధారించిన స్థలాన్ని ఈ బృందానికి చూపించినట్లు తెలిపారు. సాధ్యసాధ్యాలపై వారు నిర్ణయం తీసుకుంటారని, స్థానికులు కూడా పోర్టు నిర్మాణానికి సహకరించాలన్నారు. పలాస నియోజకవర్గం మందస మండలం బేతాళపురం బిడిమి లక్ష్మి పురం వజ్ర కొత్తూరు మండలం చీపురుపల్లి మెట్టూరు ఈ రెండు ప్రాంతాల్లో రెండు ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన చేసింది. ఈ అంశంపై ఆదివారం పలాస సూది కొండ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సభ్యులు మాట్లాడారు. ఎయిర్పోర్ట్ లకు 1400 ఎకరాలు భూసేకరణ చేయడానికి సిద్ధమయ్యారు. కానీ ఎయిర్‌పోర్టులు ఎందుకు వస్తున్నాయి, ఇవి అభివృద్ధి కొరకేనా, దీని ఎవరి ప్రయోజనాలు ఉన్నాయని ప్రశ్నించారు. ఉద్దానం ప్రజలకు ఎయిర్పోర్ట్ వలన ఏం ఉపయోగం ఉంటుందన్న చర్చ మొదలైంది. వాణిజ్య పంటలు పండుతున్నచోట 1400 ఎకరాలు ఎయిర్ పోర్ట్ కోసం సేకరించాల్సి ఉంటుంది. ఈ వివరాలతో కూడిన ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా భూమిని గుర్తించి మార్కింగ్ చేయడం సరైన పద్ధతి కాదు వెనకబడ్డ ప్రాంతం ఉద్దానం అభివృద్ధి చేయాలంటే పరిపరిశ్రమలు కావాలి. ఆ పరిశ్రమలు కూడా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలై ఉండాలి. విదేశాలలో నిషేధం ఉన్న అన్ని ప్రాంతాల్లో కాదనే పరిశ్రమలు పొల్యూషన్ వెదజల్లే పరిశ్రమలు ప్రజలు ప్రాణాల్ని హాని కలిగించే పరిశ్రమలు ఈ ప్రాంతంలోకి ఎందుకు తెస్తున్నారని స్థానికంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో థర్మల్ పవర్ ప్లాంట్ లు తీసుకొచ్చారు. అప్పుడు జరిగిన పోరాటంలో ఆరుగురు మరణించారు ఇప్పటికే ఆ జీవోలు రద్దు లేదు విధ్వంసం వినాశనం చేసే వాటికి అభివృద్ధిని పేరు తగిలిస్తున్నారు.కోస్టల్ కారిడార్‌లో భాగంగా తీర ప్రాంత భూములు లక్షలాది ఎకరాలు సేకరణ చేస్తున్నారు. దీని వెనక ప్రభుత్వానికి ఒక వ్యూహం ఉంది. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో అప్పుడు కూడా ఈ ప్రాంతం మీద దృష్టి సారించారు.

## ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి

## ఎగువ సభకు ‘మెగా’ చాన్స్!

**మూడు స్థానాల భర్తీకి కసరత్తు షురూ**

**టీడీపీ రెండు.. జనసేనకు ఒక స్థానం**

**పసుపు కోటలో ఆశావహుల ఆనందం**

**గల్లాకు, బీద మస్తాన్‌కే ప్రాధాన్యం**

**ఒక సీటుపై ఢిల్లీ పెద్దల కర్చీఫ్**

**జనసేనలో మెగా బ్రదర్‌కే అవకాశం**

**కాదుకూడదంటే సానా సతీష్ రెడీ**

వైనాట్ 175 నినాదంతో పొలికేక పెట్టిన వైసీపీ అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. అవమానంతో వైసీపీ అధినేత సభనే బహిష్కరించారు. ఇదంతా ముందే ఊహించిన మాజీ మంత్రి రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య తమ రాజ్యసభ స్థానాలకు రాజీనామా చేశారు. వాస్తవానికి జగన్ విసిరిన బీసీ కార్డుతో వీరంతా రాజ్యసభకు వెళ్లారు. కానీ, మాజీ సీఎం జగన్ అనుసరించిన వైఖరిపైనే పార్టీలోని అగ్రనేతలంతా తీవ్ర మనస్తాపంతో కుమిలిపోతున్నారు. అనేక మంది వైసీపీని వీడుతున్నారు. ఏపీలో అధికారం కోల్పోయిన తరుణంలో వైఎస్సార్సీపీలో వ్యవహారాలను జీర్ణించుకోలేక రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్‌రావు రాజీనామా చేశారు. ఈ మేరకు వీరిద్దరి రాజీనామాలకు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆగస్టు 29వ తేదీన ఆమోదం తెలిపారు. మరో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తన పదవికి రాజీనామా చేశారు. సెప్టెంబర్ 23న రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామ లేఖను అందజేశారు. సెప్టెంబర్ 24న కృష్ణయ్య రాజీనామాను ఆమోదిస్తున్నట్టు రాజ్యసభ ఛైర్మన్ ప్రకటించారు. పదవీ కాలం మరో నాలుగేళ్లకు ముందే కృష్ణయ్య రాజీనామా చేయటం గమనార్హం. తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని, అందుకే రాజ్యసభ పదవికి రాజీనామా చేసినట్టు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఆ ముగ్గురి రాజీనామాతో రాజ్యసభలో వైసీపీ బలం 11 నుంచి ఎనిమిదికి పడిపోయింది.

**ఇక పెద్దల ఎంపిక సందడి..**

వైసీపీ రాజ్యసభ సభ్యుల త్యాగం ఫలితంగా ఏపీలోని మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల నగరా మోగింది. అసెంబ్లీలో స్పష్టమైన బలగంతో చిరుదరహాసం చేస్తున్న కూటమి ముగ్గురు అభ్యర్థుల ఎంపిక కసరత్తును ప్రారంభించింది. టీడీపీకి రెండు, జనసేనకు ఒక స్థానం లభించే అవకాశం ఉండటంతో%% ఆశావహుల జాతకాలపై రాజకీయ విశ్లేషణ జరుగుతోంది. ఆ మూడు స్థానాల భర్తీపై సీఎం చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. టీడీపీకి రెండు, జనసేనకు ఒక స్థానం ఖాయమైందని ప్రచారం జరుగుతోంది.

**జయదేవ్‌కు ఖాయమేనా?**

టీడీపీ నుంచి పలువురు రాజ్యసభ సీట్ల కోసం పోటీ పడుతున్నారు. టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో ఒకటి గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌కు ఖాయమైనట్టు ప్రచారం జరుగుతోంది. వైసీపీ పాలనలో ఆయన ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు. చివరకు తన అమరరాజా పరిశ్రమను ఇతర రాష్ట్రాలకు తరలించారు.. గత ఎన్నికల ముందు తాను రాజకీయాలకు దూరం అవుతున్నట్టు ప్రకటించారు. ఎన్నకల్లోనూ పోటీ చేయలేదు. ఈ స్థితిలో గల్లా జయదేవ్ కే ఈ సీటును చంద్రబాబు కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక అదే సామాజికవర్గానికి చెందిన మాజీ ఎంపీలు కంభంపాటి రామ్మోహన్ రావు, కనకమేడల రవీంద్ర సైతం రేసులో కనిపిస్తున్నారు. ఇక మంత్రివర్గం లో అవకాశం దక్కని క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు పేరునూ పరిశీలిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని .. ప్రస్తుతం ఆయనను పక్కన పెట్టే అవకాశాలున్నట్టు ప్రచారం జరుగుతోంది.

**బీసీ కార్డు ఎఫెక్ట్..**

జనసేనకు దక్కే రాజ్యసభ స్థానం రేసులో మెగా బ్రదర్ నాగబాబు పేరు వినిపిస్తోంది. ఇటీవల ఎన్నికల్లో అనకాపల్లి నుంచి నాగబాబును పోటీ చేయించాలని భావించారు. ఆ స్థానం బీజేపీకి దక్కటంతో నాగబాబు తప్పుకున్నారు. ఇప్పుడు రాజ్యసభ రేసులో నాగబాబు పేరు వినిపిస్తోంది. ఇదిలా ఉంటే మొత్తమ్మీద ఇప్పటి వరకు రాజ్యసభలో ప్రాతినిధ్యం లేని టీడీపీ, జనసేనలకు ఈ ఉపఎన్నికలతో పెద్దల సభలో చోటు దక్కనుంది. రాజీనామా చేసిన ముగ్గురూ బీసీ వర్గ ఎంపీలు కావటంతో కూటమి నేతలు ఆచితూచి నిర్ణయం తీసుకుంటున్నారు. తొలుత నాగబాబు రాజ్యసభ ఖాయమని భావించినా ఢిల్లీ జోక్యంతో ఏపీ సభ్యుల విషయంలో కొత్త సమీకరణాలు తెర మీదకు వచ్చాయి. ఈ మూడు స్థానాలు దక్కేదెవరికనే చర్చ మొదలైంది.

**ఎన్నికల షెడ్యూల్ ఇదే ..**

రాజ్యసభ ఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. 10వ తేదీన.. అభ్యర్థుల నామినేషన్ గడువు ముగుస్తుంది. 11న నామినేషన్ల పరిశీలన, 13 వరకు ఉపసంహరణకు గడువు ఉంది. 20వ తేదీన ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్.. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభ అవుతుంది. ఫలితాలను కూడా అదేరోజు ప్రకటిస్తారు.

## వైసీపీలో జంపింగ్స్ ఆగేదెన్నడు

**అక్షరవిజేత,విజయవాడ బ్యూరో:**

ఎన్నికల్లో పరాజయం తర్వాత ఏ పార్టీకి అయినా సమస్యలు వస్తాయి. కొంత మంది నేతలు వెళ్లిపోతారు. అయితే వారికి భవిష్యత్ పై ఆశలు కల్పించి పార్టీ మారకుండా చేసుకునేలా ఆ పార్టీ పెద్దలు ప్రయత్నించాల్సి ఉంది. వైఎస్ఆర్‌సీపీకి ఎమ్మెల్సీలు వరుసగా రాజీనామా చేస్తున్నా వారికి సర్ది చెప్పేందుకు పెద్దగా ఎవరూ ప్రయత్నించడం లేదు. ఏరి కోరి పార్టీలోకి తీసుకు వచ్చిన నేతలు కూడా పదవులకు కూడా రాజీనామాలు చేసి వెళ్తున్నారు. ఈ ట్రెండ్ ఇలా కొనసాగితే రాబోయే రోజుల్లో మరింత ఎక్కువగా వలసలు ఉంటాయని భావిస్తున్నారు. వైసీపీకి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఆయనను టీడీపీ నుంచి ప్రత్యేకంగా పదవి ఆఫర్ చేసి మరీ వైసీపీలో చేర్చుకున్నారు. తీరా ఇప్పుడు పార్టీ ఓడిపోయే సరికి పదవికి కూడా రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఆయన జనసేనతో టచ్ లోకి వెళ్లారని అంటున్నారు. వైసీపీకి ఇప్పటికి ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, నలుగురు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారు. ఇంకా చాలా మంది దారిలో ఉన్నారని అంటున్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు తీసుకున్న కొన్ని నిర్ణయాలు, చర్యల వల్ల ఇప్పుడు తాము నిండా మునిగిపోయే పరిస్థితిలో ఉన్నామని అనుకుంటున్న ఎక్కువ మంది నేతలు తమ దారి తాము చూసుకునేందుకు రెడీ అవుతున్నారు. వీరిలో అత్యంత సీనియర్లు కూడా ఉన్నారని వైసీపీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సిక్కోలు నుంచి నెల్లూరు వరకూ చాలా మంది సీనియర్లు నోరు తెరవడం లేదు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలలో అత్యధిక మంది తమ దారి తాము చూసుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నారని.. మూడు కూటమి పార్టీల్లో ఎక్కడ చాన్స్ వచ్చినా చేరిపోయేందుకు రెడీ అంటున్నారని వైసీపీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. శాసనమండలి సభ్యులలో నలుగురు రాజీనామా చేశారు. వారి రాజీనామాలు ఆమోదించలేదు కానీ..మరో పదిమంది వరకూ పార్టీ కార్యక్రమాల్లో అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారు. మండలికి వచ్చినా సైలెంటుగా గా కూర్చుని వెళ్లిపోయారు. వైసీపీ సభ్యులతో కలిసి టీడీపీ సభ్యులపై విరుచుకుపడేందుకు సిద్ధపడలేదు. అందుకే పది మంది సభ్యులే టీడీపీకి మండలిలో ఉన్నా.. అధికారికంగా 30కిపైగా సభ్యులు వైసీపీకి ఉన్నా కనీస ప్రభావం చూపలేకపోయారని భావిస్తున్నారు. మరో వైపు వైసీపీ హైకమాండ్ అనేక రకాల సమస్యలతో ఉక్కిరి బిక్కిరి అవుతోంది. పార్టీ నేతల్ని బుజ్జగించే పరిస్థితిలో లేదు. లడ్డూ కల్తీ వ్యవహారం దగ్గర నుంచి అదానీ విద్యుత్ ఒప్పందాల వరకూ అనేక అంశాలు సమస్యలుగా మారుతున్నాయి. ఈ అంశంపై అధికార పార్టీ ఏం చేయబోతోందోనన్న ఉత్కంఠ ఉంది. పార్టీ నేతలతో పని లేదని.. పార్టీ మీద ఆధారపడేవారు వెళ్లిపోయినా నష్టం లేదని వారి కోసం సమయం వృధా చేసుకోవాల్సిన అవసరం లేదని భావిస్తున్నారని అంటున్నారు. అంటే పార్టీని వీడిపోయేవారు పోయినా పట్టించుకోమని చెబుతున్నట్లుగా తీరు ఉందని అనుకోవచ్చు.

## అదానీని కేంద్ర ప్రభుత్వమే కాపాడుతోంది: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : సౌర విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి అదానీ లేదా, అదానీ గ్రూపు వ్యక్తులు భారతీయ అధికారులకు ముడుపులు ముట్టజెప్పారని అమెరికా కోర్టులో కేసు నమోదైంది. ఈ వ్యవహారం ప్రస్తుతం పెను సంచనలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రంపై విరుచుకుపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ‘అదానీ విషయం బయటకు వచ్చినా.. ఆయననెందుకు అరెస్టు చేయలేదు. అదానీపై ఆరోపణలు వచ్చినా.. సహజంగానే ఈ ఆరోపణల్ని ఆయన యధావిధిగా తిరస్కరిస్తారు. ఈ విషయంలో అదానీని అరెస్టు చేయమని మేము డిమాండ్ చేస్తున్నాం’ అని ఆయన అన్నారు. కాగా, ‘చిన్న చిన్న ఆరోపణలకే ప్రజల్ని అరెస్టు చేస్తున్నారు. అదే జెంటిల్‌మెన్ అయిన గౌతమ్ అదానీ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చిన వ్యక్తిని అరెస్టు చేయరా? జైల్లో ఉండాల్సిన అదానీని కేంద్ర ప్రభుత్వం కాపాడుతోంది’ అని రాహుల్ ఆరోపించారు.

## మరో ఫార్మా కంపెనీలో ప్రమాదం.. సీఎం చంద్రబాబు ఆరా

అమరావతి: అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలో నిన్న(మంగళవారం) అర్ధరాత్రి ప్రమాదం జరిగింది. ఠాగూర్ లేబొరేటరీస్‌లో విషవాయువు లీక్ అవడంతో ఒడిశా కార్మికుడు మృతి చెందగా, మరో 9 మందికి అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

చంద్రబాబు ఆర

పరవాడ ఫార్మాసిటీలో ప్రమాద బాధితులకు అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. బాధితులకు ప్రభుత్వ పరంగా అండగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. విశాఖ జిల్లా పరవాడ ఫార్మాసిటీ ఠాగూర్ లేబరేటరీలో జరిగిన ప్రమాదంలో అస్వస్థతకు గురైన సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో మాట్లాడారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లీక్ అయిన ఘటనలో ఒకరు చనిపోగా, ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని... వారిని క్రిటికల్ కేర్ సెంటర్లో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.అస్వస్థతకు గురైన వారిలో మరో ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారికి సాయం అందించాలని చంద్రబాబు అధికారులుకు నిర్దేశించారు. బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**పరవాడ ప్రమాదంపై హోంమంత్రి అనిత**



తీవ్ర ఆగ్రహంపరవాడ ప్రమాదంపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందస్తు ఆదేశాలు ఇచ్చినా.. కంపెనీల నిర్లక్ష్య వైఖరిపై హోంమంత్రి అనిత సీరియస్ అయ్యారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి హోంమంత్రి అనిత వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైనవారితో పాటు యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై.. దర్యాప్తు అనంతరం కఠిన చర్యలు ఉంటాయని హోంమంత్రి అనిత హెచ్చరించారు.



ఫార్మా కంపెనీలో ప్రమాదం

**బాధాకరం: మంత్రి కొల్లు రవీంద్ర**

ఫార్మా కంపెనీలో ప్రమాదం బాధాకరమని అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఠాగూర్ లేబరోటరీ యూనిట్ –3లో విష వాయువు లీకై కార్మికుడి మృతి అత్యంత బాధాకరమని అన్నారు. మరో 9 మంది అస్వస్థతకు గురయ్యారనే వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఈ ప్రమాదంపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు..

కాగా.. జిల్లాలోని పలు ఫార్మా కంపెనీల్లో భద్రతా ప్రమాణాలు కొరవడ్డాయి. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఉద్యోగుల భద్రతపై కంపెనీల యాజమాన్యాలు శ్రద్ధ చూపకపోవడంతో ప్రాణ నష్టం జరుగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు జిల్లా యంత్రాంగం విచారణ కమిటీని ఏర్పాటు చేయడం, ఆ తరువాత కమిటీ బృందం ఇచ్చే నివేదిక వెలుగుచూడకపోవడం పరిపాటిగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి.

పరవాడలో 150కు పైగా ఫార్మా కంపెనీలు ..

కాగా.. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం ఎస్ఈజెడ్, పరవాడ మండలంలోని సెజ్‌లో 150కు పైగా ఫార్మా కంపెనీలు ఉన్నాయి. ఆయా కంపెనీల్లో వివిధ రాష్ట్రాల ఉద్యోగులు, కార్మికులు వేలాది మంది పని చేస్తున్నారు. అయితే పలు కంపెనీలు భద్రతా ప్రమాణాలను పాటించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరిగి కార్మికులు మృత్యువాత పడుతున్నారు. కొన్ని ఫార్మా కంపెనీల్లో రసాయనాలు లీక్ అవడం, గ్యాస్ రిఫైనరీల నుంచి మంటలు ఎగిసి పడడం, రసాయనాలు నిల్వ చేసే ట్యాంకర్లు, రియాక్టర్లు పేలిపోవడం వంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి.

ప్రమాదకరమైన కెమికల్స్ వినియోగం..

ఆ సమయంలో కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు అనేక మంది ప్రమాదాల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతున్నారు. మరి కొందరు క్షతగాత్రులవుతున్నారు. చాలా కంపెనీల్లో ప్రమాదకరమైన కెమికల్స్ వినియోగిస్తుంటారు. అటువంటి కెమికల్స్ నిర్వహణ బాధ్యతలను తక్కువ ఖర్చుతో చేపట్టేందుకు పలు కంపెనీల యాజమాన్యాలు సబ్ కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. సబ్ కాంట్రాక్టర్లు కెమికల్స్ నిర్వహణ విషయంలో నైపుణ్యం కలిగిన ఉద్యోగులను నియమించుకోకపోవడం వల్ల తరచూ ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరుగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. నైపుణ్యం లేని ఉద్యోగుల నియామకాలు, రక్షణ చర్యల గురించి ఎవరైనా ప్రశ్నిస్తే యాజమాన్యాలు ఆ ఉద్యోగులను నిర్ధాక్షిణ్యంగా విధుల నుంచి తొలగిస్తున్నాయి. దీంతో కార్మికులు, ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు.

ఆగని ప్రమాదాలు

అచ్యుతాపురం, పరవాడ, రాంబిల్లి మండలాల్లో ఫార్మా కంపెనీల్లో గత పదేళ్ల కాలంలో చిన్నా, పెద్ద కలిపి 50కు పైగా ప్రమాదాలు జరిగాయి. ఇప్పటి వరకు 40 మందికి పైగా వేర్వేరు ప్రమాదాల్లో కార్మికులు, ఉద్యోగులు మృతి చెందారు. 120 మందికిపైగా క్షతగాత్రులుగా మారారు. పరవాడ మండలంలో రెండేళ్ల కిందట ఒక ప్రముఖ ఫార్మా కంపెనీలో భారీ అగ్నిప్రమాదం జరిగి ఐదుగురు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు క్షతగాత్రులయ్యారు. ఏడాది కిందట అచ్యుతాపురం ఈఎస్ఈజెడ్‌లో జీఎంఎఫ్సీ ల్యాబ్స్‌లో రియాక్టరు పేలిన ఘటనలో ఒకరు మృతి చెందగా, నలుగురు గాయాల పాలయ్యారు. పరవాడ ఫార్మాసిటీలో సాయినాథ్ కెమికల్స్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు, స్మైలెక్స్ కంపెనీలో సంభవించిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు అప్పట్లో మృతి చెందిన సంగతి తెలిసిందే.

పలువురికి అస్వస్థత..

అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో సీడ్స్ విభాగంలో 2022 జూన్ 3న, ఆగస్టు 2న విషవాయువు లీకై అనేకమంది మహిళా ఉద్యోగులు అస్వస్థతకు గురయ్యారు. గత ఏడాది జూన్ నెలలో రాంబిల్లి మండలంలో సాహితీ ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం జరిగి ఇద్దరు కార్మికులు మృతి చెందారు. నలుగురు గాయాలపాలయ్యారు. అచ్యుతాపురం ఎస్ఈజెడ్, పరవాడ, రాంబిల్లి మండలాల్లో పలు ఫార్మా కంపెనీల్లో తరచూ జరుగుతున్న ప్రమాద ఘటనలు మరువక ముందే అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో రాంబిల్లి మండల పరిధిలో ఉన్న వసంత్ కెమికల్స్ కంపెనీలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనలో ఒడిశాకు చెందిన ఓ కార్మికుడు మృతి చెందాడు. కంపెనీలో రియాక్టరు వద్ద సేఫ్టీ రివ్యూ వాల్వ్ లీకు కారణంగా మంటలు ఎగిసిపడడంతో కార్మికులు, ఉద్యోగులు భయాందోళనతో పరుగులు తీశారు.

మొక్కుబడి తనిఖీలు

ఫార్మా కంపెనీల్లో ఉద్యోగుల భద్రత, ప్రమాదాల నివారణకు ఏ విధమైన చర్యలు చేపడుతున్నారనే దానిపై విచారణ జరపాల్సిన అధికారులు మొక్కుబడిగా తనిఖీలు చేసి చేతులు దులిపేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కార్మిక, అగ్నిమాపక శాఖల అధికారులు ఏడాదిలో కనీసం నాలుగు పర్యాయాలు తనిఖీలు చేసి పరిస్థితులను చక్కదిద్దే దిశగా కంపెనీల యాజమాన్యాలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సి ఉన్నా ఆ విధంగా జరగడం లేదు. ఫార్మా కంపెనీల్లో కంట్రోల్ కాని రియాక్టర్లు ఉంటాయి. వాటిలో నిరంతరాయంగా హై టెంపరేచర్ ద్రవాలను మరిగిస్తూ ఉంటారు. ఈ క్రమంలో నిపుణులైన ఉద్యోగులు, కార్మికులు ఆయా రియాక్టర్లు పనిచేసే విభాగాల్లో అధిక ఉష్ణోగ్రత కారణంగా రియాక్టర్లు పేలిపోకుండా, ఇతరత్రా అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా పర్యవేక్షించాల్సి ఉంటుంది. కానీ ఫార్మా కంపెనీల్లో నిపుణులైన ఉద్యోగులు లేకపోవడం వల్లే తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కనీస చర్యలేవీ..

ఫార్మా కంపెనీల్లో రియాక్టర్లు పేలడం, పైపులైన్ లీకేజీల కారణంగా తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. వ్యర్థ రసాయనాలు ప్రవహించే పైపులైన్‌లు సక్రమంగా ఉన్నాయా?, లేదా? అనేది తరచూ పర్యవేక్షించాలి. వ్యర్థ రసాయనాలు శుద్ధి చేసిన తర్వాతే బయటకు పంపాల్సి ఉన్నా ఆ విధమైన చర్యలు చేపట్టక పోవడం వల్ల ప్రమాదాలు జరగుతున్నాయని తెలుస్తోంది. అచ్యుతాపురం, పరవాడ సెజ్‌లలో అత్యధిక శాతం మంది నిపుణులైన ఉద్యోగులు లేని కారణంగా తరచూ జరుగుతున్నా ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టలేకపోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



## తులసమ్మపార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన



మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు...అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలోని, 7వ వార్డ్, కృష్ణారెడ్డి డొంక కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బొగ్గవరపు చెంచుపున్నయ్య భార్య తులసమ్మ మృతి చెందడం జరిగింది, వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు...

## రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు తీసుకున్న దేగల ప్రభాకర్ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత గుంటూరు

గుంటూరులోని బృందావన్ గార్డెన్స్ లో రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు తీసుకున్న దేగల ప్రభాకర్ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని వారిని సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్ట కాలంలో పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు వుంటుందని, దేగల ప్రభాకర్ దీనికి నిదర్శనం అని తెలిపారు.

## కట్టెబోయిన గంగయ్య పార్థివ దేహానికి నివాళు లర్పించి, పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.



అక్షర విజేత సంక్రాంతి పాడు

నాదెండ్ల మండలం సంక్రాంతిపాడు గ్రామ మాజీ సర్పంచ్ కట్టెబోయిన వీరాస్వామి సోదరుడు కోపరేటివ్ సొసైటీ రిటైర్డ్ ఉద్యోగి కట్టెబోయిన గంగయ్య నిన్న స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకుని సంక్రాంతిపాడు గ్రామంలోని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.ఈ కార్యక్రమంలో కట్టెబోయిన వీరాస్వామి, శివమాణిక్యాలు,జెట్టి బొల్లయ్య,బత్తుల చిన్న వెంకటేశ్వర్లు,కొక్కెర బిక్షాలు, క్రీస్తు రాజు , గేరా కుమార్, గొర్రె శివ, జరుగుమల్లి యేసురత్నం తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుదాం



ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని. కె. నాగలక్ష్మి
అక్షర విజేత, దేవరపల్లి

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గోపాలపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో దేవరపల్లిలో అంగన్వాడీలు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారినికె .నాగలక్ష్మి మాట్లాడుతూ

బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం. బాల్య వివాహాలు, బాలికల రక్షణబాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండావారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలని సూచించారు.

నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం మరియు సమాజంలో

బాల్య వివాహాలు జరగకుండా చూస్తాను. అంగన్వాడి కార్యకర్తలు

బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ

మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తాము.- విద్య మరియు భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను ప్రతిజ్ఞ చేశారు."బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దడానికి తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారిని కే నాగలక్ష్మి, వెలుగు ఏపిఎం మెంబర్స్ నాగలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్లు విజయలక్ష్మి, శశికళ, విజయశాంతి, తదితర అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం జల జీవన్ మిషన్ నిధులను ఉపయోగించకుండా భ్రష్టు పట్టించింది - ప్రత్తిపాటి.

### -నీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి - ప్రత్తిపాటి పుల్లారావు.

అక్షర విజేత చిలకలూరిపేట



గడిచిన 5 సంవత్సరాలలో జల జీవన్ మిషన్ నిధులను ఉపయోగించకుండా ఉండటం వల్ల, గ్రామాలలో నీటి సమస్యలు అలాగే ఉన్నాయని మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలో వారి నివాసంలో మంగళవారం ఉదయం ఆర్డబ్ల్యూఎస్ మరియు ఎన్ ఎస్ పి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో డిసెంబర్ 5 నా జరిగే నీటి సంఘాల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ,చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలో పసుమర్రు గ్రామంలో చెరువుకు 6 కోట్ల నిధులతో పనులు పూర్తి అయినప్పటికీ,గ్రామంలో నీటి సరఫరా జరగడం లేదు. నీటి సరఫరా సమస్యలు నిరంతరం ఎందుకు వస్తున్నాయని, వెంటనే చెరువుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. నియోజకవర్గంలో 30 కోట్ల రూపాయల నిధులతో 64 పనులకు సంబంధించి,జల జీవన్ మిషన్ గ్రాంట్ కింద విడుదల అయిన పనుల పురోగతి వివరాలను ప్రత్తిపాటి పుల్లారావు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకూ 18 పనులు పూర్తి కాగా, 5 పనులు జరుగుతున్నాయని,41 పనులు ఇప్పటివరకూ మొదలు కాలేదని ఈ ఈ తెలయజేయడం జరిగింది.ఇక మీదట ప్రణాళికా బద్ధంగా పనులన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పనులు పూర్తి చేయాలని అధికారులను ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించడం జరిగింది.

# నాటి తప్పులు సరిచేస్తూ.. ప్రజలకు సేవలు చేరువ చేస్తూ ...

కూటమి ప్రభుత్వంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రక్షాళన సమూలం
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వసతులు మెరుగుపర్చాలి
జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి
అక్షర విజేత చిలకలూరిపేట



ఆస్తుల క్రయ, విక్రయాలకు కేంద్రంగా ఉన్న రిజిస్ట్రేషన్ శాఖను కూటమి ప్రభుత్వం సమూల మార్పులు తీసుకురావడంతో సేవలు సరళమయ్యాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ముడిపడి ఉన్న స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖను గత వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని, అనాలోచిత నిర్ణయాలతో అస్తవ్యస్తం చేసిందని తెలిపారు. దీంతో నిర్వహణ అధ్వానంగా మారి నిత్యం సర్వర్ సమస్యలు తలెత్తాయని, రిజిస్ట్రేషన్లకు జనం రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని గుర్తు చేశారు. నాన్ జ్యుడిషియల్ పత్రాల స్థానంలో ఇ-స్టాంపింగ్ వ్యవస్థ ప్రవేశపెట్టిందని, జనం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైనా పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వ్యవస్థను మొత్తం ప్రక్షాళన చేస్తోందని, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖకు పూర్వ వైభవం తెచ్చేలా చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.

తప్పులు సరిచేస్తూ.. ప్రజలకు సేవలు చేరువ చేస్తూ ...

గత వైకాపా ప్రభుత్వం సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టిందని సచివాలయ కార్యదర్శులకు అరకొరగా శిక్షణ ఇచ్చి జాయింట్ సబ్ రిజిస్ట్రార్లుగా గుర్తింపు ఇచ్చిందని, కొన్ని గ్రామ, వార్డు సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా మార్చిందని బాలాజి గుర్తు చేశారు. సచివాలయాల్లో రాష్ట్రంలో లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా అందులో వైసీపీ నాయకులకు సంబంధించి పలు అక్రమ రిజిస్ట్రేషన్లు యథేచ్ఛగా జరిగాయని ఆరోపించారు. కొత్త ప్రభుత్వం రాకతో ఈ విధానం పూర్తిగా రద్దైందన్నారు. నాటి ప్రభుత్వం నాన్ జ్యుడిషియల్ స్టాంపులు తెప్పించలేక ఇ-స్టాంపింగ్ విధానాన్ని అమలులోకి తెచ్చిందని, నాసిరకం పేపర్లపై ముద్రించి ఇవ్వటాన్ని జనం వ్యతిరేకించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మొదటగా ఇ-స్టాంపింగ్ విధానాన్ని రద్దు చేసి తిరిగి పాత నాన్ జ్యుడిషియల్ స్టాంపులను అందుబాటులోకి తీసుకొచ్చిందని వెల్లడించారు. గతంలో ఎంకబరెన్స్ సర్టిఫికెట్, సర్టిఫైడ్ కాపీల కోసం జనం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి ఉండేదని చెప్పారు. ఇక నుంచి ఈసీలు, సీసీలను నేరుగా ఆన్లైన్ నుంచి డౌన్లోడు చేసుకునే సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు.దీంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కూర్చునే సీటింగ్ ఎత్తును పూర్తిగా తగ్గించి, ప్రజలకు అందుబాటులో ఉండే ఉద్యోగిగా మార్చారని వెల్లడించారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వసతులు మెరుగుపర్చాలి...

ప్రజలకు సేవలను చేరువ చేసిన కూటమి ప్రభుత్వం కార్యాలయాలను ఆధునీకరణపై దృష్టి సారించాలని బాలాజి కోరారు. చిలకలూరిపేట పట్టణంతో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు శిధిలావస్తతకు చేరుకున్నాయని, వీటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు కొనసాగిస్తూనే, ప్రజలకు వసతులు మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు రాజకీయరంగు వద్దు ఎమ్మార్పీఎస్....

### సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి.......
### ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో తక్షణమే ఎస్సీ వర్గీకరణను చేపట్టాలి

అక్షర విజేత మంగళగిరి...!




ఎస్సీ వర్గీకరణకు రాజకీయ రంగు పులవద్దుఅని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి చిలువూరు నాగరాజు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి ఐబీఎన్ ప్రెస్ క్లబ్ నందు బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల పాటు పోరాడిన ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైన అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాదిగ, మాల సోదరులు స్వాగతించి అమ్ములు అయ్యే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. అణగారిన పేద ప్రజలకు సామాజికంగా న్యాయపరంగా తగిన న్యాయం జరిగేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించారని ఆయన ఆశయాలను మాదిగలు, మాలలు ఆచరించి ముందుకు వెళ్లాలని నాగరాజు సూచించారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్నాయి అని తెలుగు ఉభయ రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు చట్టబద్ధత కల్పించి అమలు చేసేందుకు సోదర భావంతో మాలలు మాదిగలు ఐక్యంగా కృషి చేయాలని కోరడం జరిగింది. కొన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ రాజకీయ లబ్ధికోసం ప్రయత్నిస్తున్నాయని వాటిని ఐక్యంగా తిప్పి కొట్టాలని చిలువూరు నాగరాజు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో పెట్టి చట్టం చేయవలసిన అవసరం లేదన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం చూపకుండా ఏడు దశాబ్దాల పాటు దళితులను మోసం చేశారని నాగరాజు విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎమ్మెల్యే నవీన్ మాదిగ ఎరుకల హక్కుల పోరాట సమితి గుంటూరు జిల్లా నాయకులు కట్టా నాగరాజు, ఎమ్మార్పీఎస్ మంగళగిరి నియోజకవర్గ నాయకులు మందపాటి అజయ్ మాదిగ, మాదిగ విద్యార్థి సమైక్య నాయకులు దూరు వంశీ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఓం అం అః రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...









అక్షరవిజేత,భీమవరం :

మర్యాదలకు ఆతిధ్యమంటే భీమవరమేనని, అటువంటి భీమవరంలో ఎన్నో రుచులతో ఓం అం అః నూతన రెస్టారెంట్ ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు, భీమవరం పద్మాలయ థియేటర్ రోడ్డులోని కోదండ రామాలయం వద్ద నూతన ఓం అం అః రెస్టారెంట్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు రుచికరమైన భోజనాలను అందించాలని అన్నారు. నిర్వాహకులు జి వాసు వర్మ, యు మోహిత్ వర్మ మాట్లాడుతూ మా రెస్టారెంట్ లో రుచికరమైన అన్ని రకాల వెజ్ అండ్ నాన్ వేజ్ బిర్యానీలు లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, టౌన్ హాల్ అధ్యక్షులు కోళ్ల రామచంద్ర రావు, గాదిరాజు తాతారాజు, ఇందుకూరి రామలింగరాజు, అల్లూరి శ్రీధర్ రాజు, యాడ్లపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న దివ్యాంగుల కార్తీకమాస సమారాధన...







## మూడు పాఠశాలలో అంధ, బధిర, వికలాంగుల విద్యార్థులకు పోటీలు...

అక్షరవిజేత,భీమవరం :

ఈనెల 29న నిర్వహించే దివ్యాంగుల కార్తీకమాస సమారాధన సందర్భంగా భీమవరం శ్రీవెంకటేశ్వర బధిర పాఠశాల డా రమణరాజు అంధ పాఠశాల, అరుణోదయ మనోవికాస కేంద్రంలోని విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలు శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. అంధ పాఠశాలలో నిర్వాహకులు డా యు రమణరాజు, మనోవికాస కేంద్రంలో నిర్వాహకురాలు చింతలపాటి అరుణదేవి, శ్రీవెంటేశ్వర బధిరోన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎమ్ నాగ శివశంకర్లు ఆయా పాఠశాలలలో పోటీలు ప్రారంభించి దివ్యాంగులు, అభాగ్యులతో ఈ ఆటల పాటల పోటీలు నిర్వహించడం ఒక స్ఫూరిదాయక కార్యక్రమమని, మేము కూడా దేనిలో తీసిపోమని ఈ పోటీలు నిరూపిస్తున్నాయని ప్రతి సంవత్సరం సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి ఈ అభాగ్యులతో కార్తీక సమారాధన నిర్వహిస్తూ వస్తున్నారని, తద్వారా ఈ అభాగ్య దివ్యాంగులు ఎంతో ఆనందదాయకంగా పాల్గొంటున్నారని తెలిపారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర బధిరోన్నత పాఠశాలలో వాలీబాల్, షటిల్, రోప్ స్కిప్పింగ్, రన్నింగ్, క్యేరమ్స్, డ్రాయింగ్ పోటీలు, అంధ పాఠశాలలో భగవద్గీత పోటీలు, మనోవికాస కేంద్రంలో వారికి సంబంధించిన పోటీలు నిర్వహించామని, 134మంది పాల్గొన్నారని, 29న భీమవరం మార్కెట్ యార్డులో ఉదయం గం 10.00లకు వీరందరికి బహుమతులు అందిస్తామని వన భోజనాలు కూడా ఏర్పాటు చేసామని అన్నారు. యూత్ హాస్టల్స్ జిల్లా ఛైర్మన్ చిలుకూరి నరసింహారాజు, కంతేటి వెంకట్రాజుల సౌజన్యంతో బహుమతులు అందిస్తామని తెలిపారు.

# సప్తగిరి హ్యాచరీస్ అధినేత పెదబాబు జన్మదిన వేడుకలు....









ఆపద్బాంధవుడికి బెస్ట్ విషెష్ .
అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం,సత్తి సూర్యనారాయణ రెడ్డి.తొండంగి మండలం కోన ప్రాంతవాసులు ముద్దుగా పెదబాబు అంటుంటారు.పుట్టింది రావులపాలెం ప్రాంతమయినా హ్యాచరీ రంగంలో ఆసక్తి చూపిన పెదబాబు ఇందుకోసం తొండంగి మండలంలోని తీర ప్రాంతాన్ని ఎంచుకున్నారు.సప్తగిరి హ్యాచరీని స్థాపించి ఆ రంగంలో అప్రహిత జైత్రయాత్ర కొనసాగించి హ్యాచరీస్ రారాజు అనిపించుకున్నారు.ఆక్వా రంగ సామ్రాట్ గా వెలుగొందుతూ యువ శ్రామిక వేత్తలకు మార్గనిర్దేశు కులయిన పెదబాబు ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపారు.కోనలో ఏ పల్లెను కదిపినా మా పెదబాబు అని అమితమైన ప్రేమాభిమానాలు కురిపిస్తారు . ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆపద్బాంధవుడిగా నేనున్నానని భరోసా ఇవ్వడమే కాదు అన్నార్తులు కుదుటపడేలా ఆర్థిక దన్ను ఇచ్చే దయాగుణశీలి సత్తి పెదబాబు.కొందరయితే ప్రాణదానం చేసే మహనీయుడని కీర్తిస్తారు ఉంటారుమరి అలాంటి సహృదయుడు పుట్టినరోజంటే అలాంటి వారందరికీ పండగేపండగ.ఇవాళ శ్రీరామపురంలోని సప్తగిరి హ్యాచరీస్ పెదబాబు జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి.పారిశ్రామికవేత్తలు, అభిమానులు శ్రేయోభిలాషుల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసిన పెదబాబును గజమాలతో సత్కరించారు.సీనియర్ తెలుగు దేశం నేత యనమల రాజేష్... పెదబాబుకు బర్త్డే శు భాకాంక్షలు తెలిపారు.

## అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే అంజిబాబు...



అక్షరవిజేత,భీమవరం :

అన్నవరం సత్యనారాయణ స్వామి వారిని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనం అందించారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే అంజిబాబును సత్కరించారు. కార్యక్రమంలో పొత్తూరి బాపిరాజు, ఆకుల కృష్ణ, బ్యాంక్ బాబీ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాత విద్యార్థులు ఘన విజయం .



అక్షర విజేత ఇంకొల్లు

...ఈనెల 23 ,24 ,25 తేదీలలో అనంతపురంలోని శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 43వ రాష్ట్రస్థాయి అండర్17, అండర్-19 బాల బాలికల పోటీలను నిర్వహించారు.. ఈ పోటీలకు రాష్ట్రం నుండి పది జిల్లాలు పాల్గొనగా బాపట్ల జిల్లా తరపున %ఖ%-19 విభాగంలో బాపట్ల జిల్లా గుంటూరు జిల్లా పై రెండు సున్నా తేడాతో విజయం సాధించి ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది .. ఇంకొల్లు లో జడ్పీ హైస్కూల్ నందు చదువుకున్నటువంటి పాత విద్యార్థులు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో మొదటి స్థానం సాధించారు.. ఈ విజయానికి కారకులు అయినటువంటి పీ.డీ మధుమూర్తి సరైన శిక్షణ ఇచ్చి ఈ స్థాయి ఎదగడానికి ఎంతో కృషి చేశారు... బుధవారం ఇంకొల్లులో జడ్పీ హైస్కూల్ నందు జరిగిన అభినంద సభలో డిప్యూటీ హెడ్మాస్టర్ అయినటువంటి టి. ఆదినారాయణ మాట్లాడుతూ చదువుతోపాటు ఆటల్లోకూడా మా విద్యార్థులు ముందుంటారని తెలియజేశారు

.. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులు... కార్తీక్, అనిల్, శివ కృష్ణ ,వినయ్ కుమార్ ,రాజ్ కుమార్... ఈ అభినందన కార్యక్రమంలో స్కూల్ మాస్టర్ సునీల్ ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు.. ఈ విజయాలు క్రమ పద్ధతిలో సాధించడానికి కారుకులైనటువంటి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర..

## కనకదుర్గమ్మ కు కాసుల వర్షం



నగరంలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో కొలువైయున్న ఆది దంపతులను దర్శించుకుంటున్న భక్తులు పెద్ద ఎత్తున కానుకలను అమ్మవారికి సమర్పిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం ఆలయ ప్రాంగణంలోని మహా మండపం ఆరవ అంతస్తు వద్ద ఆలయ హుండీ లెక్కింపును ఈవో కేఎస్ రామారావు ఆధ్వర్యంలో అధికారులు నిర్వహించారు. హుండీ లెక్కింపు లో భాగంగా నగదు: రూ. 3,80,77 ,021/- లు అమ్మవారికి భక్తులు కానుకగా సమర్పించారు. వీటితోపాటు కానుకల రూపములో బంగారం 559 గ్రాములు,వెండి 7 కేజీల 020 గ్రాములు అమ్మవారికి భక్తులు సమర్పించుకున్నారు. ఇక విదేశీ కరెన్సీ కి సంబంధించి యుఎస్ఏ 615 డాలర్లు, ఆస్ట్రేలియా 55 డాలర్లు, కువైట్ 7 దినార్లు, క్వతార్ 27 రియాల్స్, యూఏఈ 110 దిర్హామ్స్, మలేషియా 33 రింగేట్లు, సౌదీ 19 రియాల్స్, ఇంగ్లాండ్ 30 పౌండ్లు, యురప్ 10 యూరోలు, కేనేడా 25 డాలర్లు, ఒమాన్ 0.5 రియాళ్, సింగపూర్ 10 డాలర్లు లను భక్తులు సమర్పించుకున్నారు.

ఈ హుండీ లెక్కింపు లో ఆలయ ఈవో కె ఎస్ రామరావు, డీప్యూటీ ఈవో ఎమ్.రత్న రాజు, దేవాదాయ శాఖ అధికారులు, ఏ ఈ ఓ లు, ఆలయ సిబ్బంది, ఎస్పీఎఫ్ %×%-టౌన్ పోలీసు సిబ్బంది, అమ్మవారి సేవా దారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరల గల చిన్నారులకు ఫిజియోతెరపి..



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమము బుధవారం జరిగినది. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వరరావు ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు పలు రకాల వ్యాయమాలు చిన్నారుల చేత ఆయన చేయించారు. కేంద్రంలోని నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చని అన్నారు. చిన్నారుల తల్లిదండ్రులను ఇంటి వద్ద చేయు వ్యాయామాలు, పౌష్టికాహారాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో మిగిలిన వారు ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఐ ఈ ఆర్ పి లు నాగ గోవిందు, నారాయణ రావు, ఆయా పాల్గొన్నారు.

## తుఫాన్ కు రైతులు అప్రమత్తంగా ఉండాలి - ఏవో గంగాధర్

**అక్షర విజేత జీలుగుమిల్లి :**



రాబోయే మూడు దినములలో తుఫాన్ పొంచి ఉందని వాతావరణ శాఖ వెల్లడి చేసింది. దీంతో అప్రమత్తమైన ఏలూరు జిల్లా కలెక్టర్ కె వేట్రిసెల్వి మరియు వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు జిల్లాలో ఉన్న వరి సాగు చేస్తున్న రైతులకు జాగ్రత్తలు తెలియపరచాలని ఆయా మండల అధికారులకు తెలియపరచడం జరిగింది. పై అధికారుల ఆదేశాలతో ఈ తుఫాన్ కు ఏ రకమైన పంట నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా జీలుగుమిల్లి మండలంలోని వరి సాగు రైతులను వ్యవసాయ శాఖ అధికారి కే. గంగాధర్ అప్రమత్తం చేస్తూ, మండలంలో ఉన్న వరిసాగు విస్తీర్ణం 3011 ఎకరంలు ఉండగా, ఇప్పటికీ 216 ఎకరంలలో వరి కోతలు జరిగి 648 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు వద్ద ఉందని, ఈ ధాన్యంను రైతు సేవ కేంద్రాల ద్వారా విక్రయాలు జరుపుకోవాలని, ఇంకా భూములలో ఉన్న వరి పంటను తుఫాను హెచ్చరిక వల్ల కోతలు జరుపుకుండా ఉండాలని, ఖాళీ స్థలాలలో రాశులుగా ఆరబోసిన ధాన్యంను బస్తాలలో పట్టుకోవడమో లేదా పరదాలతో కప్పుకోవడమో చేసి రైతులు జాగ్రత్త పడాలని మండలంలోని రైతులకు ఆయన తెలియజేశారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు పెయింటింగ్ పోటీలు.



**అక్షర విజేత అరకులోయ.**

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వాహకులు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. వచ్చేనెల 1వ తేదీన జరగనున్న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు డిగ్రీ మహిళా కళాశాల నిర్వాహకులు విద్యార్థినులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలన కోసం యువతి యువకులు ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో యువతను ఎయిడ్స్ నిర్మూలన కోసం చైతన్యవంతులను చేయడం కోసం సెలవు దినాలలో యువతను చైతన్య పరచాలని ఆయన కోరారు. ఎయిడ్స్ నియంత్రణ కోసం ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్విరామ కృషి జరిపి శతశాతం అత్యున్నత ఫలితాలు సాధించాయన్నారు. ఇంకా ఎయిడ్స్ నిర్మాణపై సతశాతం ఫలితాలు సాధించడానికి యువత కూడా కృషి జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పెయింటింగ్ పోటీల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పెయింటింగ్ పోటీలు నిర్వహణ వలన విద్యార్థినులలో దాగివున్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని అన్నారు. చదువులోనే కాకుండా ఆటపాటల్లోనూ, పెయింటింగ్ పోటీల్లోనూ నిష్ణాతులైతే భవిష్యత్ బంగారుమయం అవుతుందని జీవితంలో వెనుతిరిగి చూడవలసిన అవకాశమే ఉండదని ఆయన అన్నారు. విద్యార్థినులు తమ వంతు బాధ్యతగా ప్రతి కార్యక్రమాల్లో కూడా ప్రజలను చైతన్య పరచడానికి పోటీపడుతూ ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పోటీలలో కామర్స్ అధ్యాపకులు కె.బాలరాజు, బోటనీ అధ్యాపకులు మురళి, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు ధర్మారావు, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కోటనందూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి.



**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా, కోటనందూరు పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు ఈరోజు తనిఖీ చేశారు. ఈయన వెంట తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు పాల్గొన్నారు. తనిఖీ అనంతరం డి.ఎస్.పి సంతృప్తిని వ్యక్తం చేస్తూ, కోటనందూరు మండలం పరిసర ప్రాంతాలు ఏజెన్సీకి దగ్గరగా ఉండడంతో గంజాయి స్మగ్లర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్సై టీ రామకృష్ణకు సూచించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు, నిరోధానికి గట్టిగా కృషి చేయా లి...





**-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారుల కు ఆదేశాలు జారీ.**

**అక్షరవిజేత,భీమవరం:**

"బాల్ వివాహ ముక్త్ భారత్" అనే జాతీయ ప్రచార కార్యక్ర మాన్ని న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్ నుండి కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి సావిత్రి ఠాగూర్, ఆ శాఖ కార్యదర్శి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, సంబంధిత శాఖ అధికారులతో కలిసి పాల్గొని కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే అమ లు చేసే చట్టాలపై రూపొందిం చిన సమాచార గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ చేతుల మీద ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా చదలవాడ నాగరాణి మాట్లాడుతూ "బాల్ వివాహ ముక్త్ భారత్" ప్రచారం ద్వారా దేశాన్ని బాల్య వివాహ రహితంగా మార్చడంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. దీని ద్వారా విద్య, నైపుణ్యం, ఎంటర్ప్ ప్రైజ్, వ్యవస్థా పకతను ప్రోత్సహించడానికి వీలవుతుందన్నారు. బాల్యవి వాహాలు ఒక సాంఘిక దురాచారం అని, బాల్య వివాహాలు కారణంగా బాలిక విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధిలపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. వారి కలలను సహకారం చేసుకునే అవకాశాలను బాల్య వివాహాల కారణంగా దూరం చేయడమేనన్నారు. బాల్య వివాహాల నిరోధానికి సాధ్యమైన ప్రతి ప్రయత్నం అందరూ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరగడానికి చేసే ఏ ప్రయత్నం అయినా పంచాయతీ లేదా ప్రభుత్వ అధికారుల దృష్టి తీసుకురావాలని తెలిపారు. బాలల విద్య, భద్రత కోసం అందరూ కృషి చేయాలని, బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ సాకారానికి అందరు మద్దతు అవసరం అన్నారు. 18 సంవత్సరాలలోపు బాలికలను లేదా 21 సంవత్సరాలలోపు బాలురను వివాహం చేసుకోవడం చట్ట విరుద్ధమని, దీనిని ప్రోత్సహిస్తే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. నేరస్తులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలపై పోలీసులకు సమాచారం అందించడానికి డయల్ 100, 112 నెంబర్లను వినియోగించాలన్నారు. అలాగే చైల్డ్ లైన్ హెల్ప్ నెంబర్ 1098 కు కాల్ చేయాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతరాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, డిఎంహెచ్వో డా.డి.మహే శ్వరరావు, విద్యాశాఖ సహాయ సంచాలకులు కె.సంధ్య, ఐసిడిఎస్ నోడల్ అధికారి విజయలక్ష్మి, ప్యానల్ లాయర్ కె.జ్యోతి, ఎంఎల్ఎస్ హెచ్ మెంబర్ అంబేద్కర్, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ సిహెచ్ ధనలక్ష్మి, క్రాఫ్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యులు, స్పెషలిస్టులు మంచి వైద్యసేవలు అందించి రోగులలో నమ్మకాన్ని పెంపొందించుకోవాలి...

**-నిరుపేద రోగులు ప్రైవేటు హాస్పిటల్స్ కు వెళ్ళకుండా ప్రభుత్వ హాస్పిటల్స్ లో మంచి సర్వీసులను అందించాలి...**

**-అన్ని డెలివరీలు ప్రభుత్వ హాస్పిటల్ లో జరగాలి, సుఖప్రసవాలకు మొదటి ప్రాధాన్యను ఇవ్వాలి...**

**-జిల్లాలో అన్ని ప్రభుత్వ హాస్పిటల్లోఎక్విప్మెంటు, వైద్యపరికారాలు మంచి కండిషన్లో ఉండాలి...**

**-అభివృద్ధి సంఘం నిధులు నుండి అవసరాన్ని బట్టి క్రొత్తవి కొనుగోలు చెయ్యాలి...**

**-జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి...**

**అక్షరవిజేత,భీమవరం:**



ఏ ఒక్కరు ప్రవేటు హాస్పిటల్ కి వెళ్ళకుండా సమాజంలో నిరుపేదలు ఆర్థికంగా, సంతోషంగా జీవించాలని లక్ష్యంతో ప్రభుత్వ హాస్పిటల్స్ వైద్యులు, స్పెషలిస్టులు స్నేహపూరితమైన సేవలను అందించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్స్ సూపరింటెండెట్స్ తో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అధ్యక్షత వహించారు. జిల్లాలో ప్రభుత్వ హాస్పటల్స్ పనితీరు, భవన నిర్మాణాలు, సదరన్ సర్టిఫికెట్లు జారీ, ఎఫ్ ఆర్ యస్ అటెండెన్స్, తదితర 12 అంశాలపై మండలాలు వారీగా సమీక్షించి టార్గెట్స్ లోటు ఉన్న మండలాలుపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేస్తూ, వచ్చే నెలలో లక్ష్యాలు సంతృప్తిగా ఉండాలని జిల్లా కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో అప్పులు బారిన పడి కుటుంబాలు ఆర్థికంగా కృంగిపోకుండా సమాజంలో నిరుపేదలు,మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా, సంతోషంగా జీవించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రభుత్వ హాస్పిటల్స్ లో స్నేహ పూర్వకమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. డెలివరీ కేసులన్నీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే విధంగా ప్రజలకు నమ్మకాన్ని కలిగించాలని, సుఖ ప్రసవాలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని ఆదేశించారు. మన దగ్గరకు వచ్చిన కేసులను వేరే హాస్పటల్ కు పంపించకుండా మన హాస్పిటల్ లో పూర్తి వైద్య సేవలు అందించి వారిని తిరిగి చిరునవ్వుతో ఇంటికి పంపిం చాలన్నారు. వైద్యాధికారులు, స్పెషలిస్టులు ప్రభుత్వ హాస్పిటల్స్ లో రెండవ పూట ఉండుట లేదని పిర్యాదులు వస్తున్నాయని పనితీరు మార్చుకోవాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని పిర్యాదులు నిజం అయితే శాఖా పరమైన చర్యలు తప్పవని అన్నారు. సదరన్ సర్టిఫికెట్లు జారీలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన జారీ చేయాలన్నారు. పాలకొల్లు వంద పడకల హాస్పిటల్ రహదారుల పనులు పూర్తిచేసి ఈనెల చివరినాటికి సిద్ధం చేయాలన్నారు.తాడేపల్లిగూడెం, భీమవరం నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. క్రింది సాయి సిబ్బంది నుండి వైద్యాధికారి వరకు ఎఫ్ ఆర్ యస్ అటెండెన్స్ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. హాస్పిటల్ అభివృద్ధి సంఘం నిధుల నుంచి హాస్పిటల్ కావలసిన ఎక్విప్మెంటు, వైద్య పరికరాలు కొనుగోలు చేసుకోవాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టార్గెట్స్ ఇంత తక్కువగా పెట్టినప్పటికీ పూర్తి చేయలేక పోవడం ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలని అప్పుడే ప్రజలకు మన వైద్యసేవలు పట్ల నమ్మకం, గౌరవం కలిగి ప్రభుత్వ ఆసుపత్రులకు పేషెంట్ల సంఖ్య పెరుగుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి. మహేశ్వర రావు, డి సి హెచ్ ఎస్ అధికారి డా.పి. సూర్యనారాయణ, ఏపి మెడికల్ కార్పొరేషన్ డిఇ యం.శ్రీనివాస రెడ్డి,ప్రభుత్య హాస్పిటల్స్ సుపడెంట్లు, హౌస్ కీపింగు పిఆర్వో ఏ.కిరణ్ కుమార్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోటనందూరు గ్రామంలో పొలం పిల్లిస్తుంది కార్యక్రమము.





**-మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్.**

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు గ్రామములో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది, రైతులకు ముందస్తుగా వరి పంట కోతకు సిద్ధంగా ఉన్నవి. తుఫాను అనంతరం పంట కోత కోయాలని, అపరాలు వేసిన రైతులందరూ ఎకరానికి రూ 300 లుచొప్పున ఇన్సూరెన్స్ చేసుకోవాలని దీని వలన మండలం యూనిట్గా వాతావరణం అనుకూల పరిస్థితులు లేనప్పుడు ఎకరానికి 25000 నుంచి 30000 రూపాయలు వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలియజేశారు, పిఎం కిసాన్ అమౌంటు క్రెడిట్ కాని రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు.ఈ సమావేశమునకు చిరంజీవి రాజు, రైతులు, వ్యవసాయం ఏఈఓ అధికారులు కేవి శివకుమారి , సురేష్ గ్రామ వ్యవసాయ సలహా అధికారి ఏ జ్యోతి పాల్గొనారు.





# ఇరవై కేజీల గంజాయితో పట్టుబడ్డ నలుగురు వ్యక్తులు

**అక్షర విజేత గోపాలపట్నం::**

విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుండి ఇరవై కేజీల గంజాయిని కొనుగోలు చేసి కేరళలో అమ్మడానికి అక్రమ రవాణా చేస్తూ ఉత్తర సింహాచలం రైల్వే క్వార్టర్స్ వద్ద నలుగురు వ్యక్తులు గోపాలపట్నం పోలీసులకు చిక్కారు,ఈ సందర్భంగా గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెస్టు ఎసిపి అన్నెపు నరసింహమూర్తి మాట్లాడుతూ విశాఖ ఏజెన్సీ నుంచి గంజాయిని వివిధ మార్గాలలొ విశాఖ కు తరలించి ఇక్కడ నుండి పలు రవాణా మార్గాలు ద్వారా దేశం లో వివిధ ప్రాంతాల కు తరలించేందుకు అనువుగా ఉండటంచేత విశాఖ నుండె గంజాయి ని తరలిస్తూ విశాఖ పోలీసువారి చాకచక్యానికి పట్టుబడి జైలు పాలవుతున్నారని, ముఖ్యంగా యవత, ఉన్నత విద్య ను అభ్యసిస్తున్న వారు,గంజాయి ముటా ఇచ్చె డబ్బులకు ఆసపడి తమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని,గంజాయి మత్తు కు అలవాటు పడిన కుర్రాల్లు తల్లి తండ్రుల ను వేదిస్తూ నానా రకాలుగా మనోవ్యధకు గురి చేస్తున్నారని అన్నారు, గోపాలపట్నం స్టేషన్ సిఐ సురేష్ ఆద్వర్యంలో ఎస్ఐ లు అప్పలనాయుడు, రామకృష్ణ ల బృందం ఇరవై కేజీల గంజాయిని కేరళ లొ అమ్మకానికి అక్రమ రవాణా చేస్తూ ఉత్తర సింహాచలం రైల్వే క్వార్టర్స్ వద్ద కేరళ రాష్ట్రానికి చెందిన కేసి శ్రీజిత్(36) ఎమ్ ఎ పప్పాచన్(47) అజిల్ జోన్(35) వల్లంగి అదర్స్ (20) అనె నలుగురు వ్యక్తులు పట్టు బడ్డారని తేలిపారు,వీరి



వద్దనుండి ఇరవై కేజీల గంజాయిని,నాలు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని గోపాలపట్నం పోలీసులు ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ భూములు గుర్తిస్తున్నారా పెద్దలకు కట్టబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారా?

**అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో :**

రాష్ట్రంలో ఎక్కడలేని చట్టాలను బద్వేలు లో అమలు చేయడానికి అధికారులు చాలా ఉత్సాహం చూపుతున్నారు. బద్వేల్ పట్టణం లోను మరియు బద్వేల్ నియోజకవర్గంలోనూ వందల ఎకరాలు బినామీ పేర్లతో పెద్దలు అనుభవిస్తుంటే వాటిని చూసి చూడనట్టు వ్యవహరిస్తూ బినామీలకు వంత పాడుతూ అసలైన అసైన్మెంట్ దారులకు మొండి చేయి చూపే విధంగా అధికారుల తీరు తయారైందని బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు వీర శేఖర్ బద్వేల్ నియోజకవర్గం భారత కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ మరియు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఇమ్మానియేలు అన్నారు.బుధవారం దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సిపిఐ కార్యాలయం నందు సమావేశం నిర్వహించడమైనది

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఈ నియోజకవర్గంలో అక్కెం గుండ్ల నుంచి అట్లూరు వరకు వందల ఎకరాల భూములు దళితులకు సంబంధించిన అసైన్మెంట్ భూములు పెద్దల చేతుల్లో ఉన్నాయని వాటిని ముందుగా గుర్తించి నిజమైన లబ్ధిదారులు అసైన్మెంట్ దారులకు అప్పచెప్పాల్సిన బాధ్యత రెవెన్యూ డివిజనల్ అధికారి పై ఉందని అది విస్మరించి ఖాళీ స్థలాలను వెతుకులాడి ఆ ఖాళీ స్థలాలను పెద్దలకు కట్టపెట్టే పనిలో ఉండడం ఎంతవరకు సమంజసం అని వారు అధికారులను ప్రశ్నించారు.ఇల్లు లేని నిరుపేదలు రెండు సెంట్లు స్థలంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తుంటే వారిపైన అనేక రకమైన చట్టాలను ఉపయోగించి వారికి నిలువ నీడ లేకుండా చేసే క్రూరమైన ఆలోచన మానుకోవాలని, ఇప్పటికీ బద్వేల్ టౌన్ నందు చాలామంది దళితులకు సొంత గృహాలు లేవని అలాంటివారు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తే తప్పు ఏమిటి అన్నారు చట్టాలు సామాన్య ప్రజల పైన ఉపయోగించడానికి కనపడతాయా వందల వేల ఎకరాలు దోపిడీ చేసి పంటలు పండించుకుని కంచెలు వేసి అనుభవిస్తుంటే వారు అధికారుల కండ్లకు కనిపించరా అన్నారు.



బద్వేల్ నియోజకవర్గం లో దళితులకు ఇచ్చిన భూములను బినామీ పేర్లతో అనుభవించేటువంటి పెద్దలు ఎవరైనా సరే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారి దగ్గర నుంచి భూములను అసైన్మెంట్ దారులకు ఇప్పించేంతవరకు దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ ఏడు మండలాలలో ముందు ఎంతమంది అసైన్మెంట్ లబ్ధిదారులు ఉన్నారో వారి జాబితా విడుదల చేయాలని ఎంతమంది దగ్గర ఆ భూములు ఉన్నాయి ఆ భూముల్లో ఎవరు ఉన్నారు అన్న విషయాలను బయటపెట్టాలని అసైన్మెంట్ దారుల నుంచి లాక్కున్న భూములను తిరిగి వారికి చెందే విధంగా రెవెన్యూ డివిజనల్ అధికారి చొరవ చూపాలని అన్నారు మున్సిపల్ కమిషనర్ గారు ముందు ఈ పట్టణ ప్రజలు కట్టే పనులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా వచ్చిన వెంటనే స్థలాలను గుర్తించడంలో నిమగ్నం కావడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మీరు పేదల పక్షాన నిలవాల్సింది పోయి పేదల కడుపు కొట్టే ప్రయత్నం చేస్తే భారత కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని ఎంతటి వారినైనా ప్రజా బోనులో నిలబెడతామని వారు హెచ్చరించారు. బద్వేల్ పట్టణం నందు కల్వర్టులు దేవాలయ భూములు అసైన్మెంట్ భూములు నిర్ధాక్షిణ్యంగారెవెన్యూ అధికారులే పెద్దలకు కట్టబెట్టి మామూలు వసూలు చేసుకుంటూ ఉంటే వారిపై చర్యలు తీసుకోకుండా రాష్ట్రంలో లేని చట్టాలను బద్వేల్ లో అమలు చేసి పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి దళిత ప్రజానీకానికిసెంటు భూమి లేకుండా చేయాలనే కుట్ర తిప్పికొడతామని 1977 వ సంవత్సరంలో హాసన్ అసైన్మెంట్ భూముల అన్యాక్రాంతనిషేధ చట్టం తూచా తప్పకుండా అమలు చేయాలని లేని పక్షంలో ఆ చట్టం అమలకై దశల వారి పోరాటాలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. డి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగ వెంకటరమణ జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు పెంచలయ్య సిరిగిరి ప్రసాద్ పట్టణ కార్యదర్శి రమణ నాయకులు నరసింహులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రభాకర్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కోనసీమ జిల్లాకు పర్యాటక సొబగులు..

## -లొల్ల లాకుల వద్ద బోటు రేస్ కు సన్నాహాలు- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్...

**అక్షరవిజేత,అమలాపురం:**

అంబేద్కర్ కోనసీమజిల్లాకు పర్యాటక సొబగులు సమకూ ర్చడంలో భాగంగా ఆత్రేయ పురం మండలం లొల్ల లాకుల వద్ద బోటు రేసు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. అమలా పురం కలెక్టరేట్ లో మంగళ వారం ఆయన పర్యాటక కమిటీ సభ్యులతో సమావేశ మయ్యారు. జిల్లాలో పాసర్ల పూడి, ఆదుర్రు గ్రామాల్లో బోటింగ్ టెర్మినల్స్ ఏర్పాటు, కోటిపల్లిలో టూరిజం రిసార్ట్, ఆపరేషన్ మేనేజ్మెంట్ నిర్వ హణ పనులు, ఆత్రేయ పురం మండలం లొల్ల లాకుల వద్ద ఫెడల్ బోట్ రేస్ నిర్వహణ అంశాల పురోగతిపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లాకు వచ్చే పర్యాటకు లకు ప్రకృతి రమణీయతతో కూడిన చక్కటి వాతావర ణంలో మానసిక ఉల్లాసాన్ని అందించేందుకు లొల్ల లాకు లకు ఎగువ భాగంలో (అప్ స్ట్రీమ్) బోటు రేసు నిర్వహ ణకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లొల్ల లాకుల వద్ద ప్రస్తుతం జల వనరుల శాఖ ఆధ్వర్యం లో ఉన్న కట్టడాలు. సామాగ్రి జోలికి వెళ్లకుండా మిగిలిన స్థలాన్ని అద్దె ప్రాతిపదికన ఏజెన్సీలకు కేటాయించేలా ఆలోచన చేస్తున్నామన్నారు. పశ్చిమగోదావరి జిల్లా సిద్ధాం తం రాకుల వద్ద ఏర్పాటు చేసిన స్నైజ్ బోట్ రేస్ మాదిరిగా లొల్ల లాకుల వద్ద ఫెడల్ బోట్ రేస్ నిర్వహించ డానికి ఖర్చులు, రాబడిని దృష్టిలో ఉంచుకుని పర్యాటక శాఖకు లాభదాయకంగా ఉండే లా ఆర్థిక సరమైన నమూ నాలు రూపొందించి డిసెంబర్ 3వ తేదీ నాటికి సమర్పించా లని పర్యాటక శాఖ అధికారు లను ఆదేశించారు. సంక్రాంతి పండుగ వేళల్లో గతంలో బోట్ షికారు నిర్వహించిన మత్స్య కార ఏజెన్సిలను, ఇతర చోట్ల ఇదే తరహా బోటు రేసు నిర్వ హిస్తున్న పర్యాటక ఏజెన్సీల ను సంప్రదించాలని అధికారు లకు సూచించారు.తదుపరి ఈ ప్రాంతాన్ని రిసార్ట్స్ వంటి వస తులతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. పర్యా టక అధికారులు పూర్తిస్థా యిలో మెకానిజంపై దృష్టి పెట్టి అంచనాలు రూపొందించా లన్నా రు. భూముల విలువ,



నిర్మాణాల పెట్టుబడి, ఆదా యం తదితర అన్ని కోణాల్లో సమీక్షించి నివేదిక రూపొందిం చాలని కొత్తపేట ఆర్డవో శ్రీకర్ ను ఆదేశించారు. ఆదేవిధంగా లాకుల సుందరీకరణ, అభి వృద్ధి, ఆపరేషన్ ఏజెన్సీల ఎంపికపై కూడా దృష్టి సారించా లన్నారు. అవసరమయితే రహదారులు భవనాల శాఖ ద్వారా పర్యాటకుల సౌక ర్యార్థం బారికేడింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జా యింట్ కలెక్టర్ టి. నిషాంతి, డిఆర్ మదన్ మోహన్ రావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి వెంకటాచలం డివి జనల్ మేనేజర్ పవన్ కుమార్, మేనేజర్ గంగబాబు జలవ నరుల శాఖ డిఈలు బి. శ్రీనివాసరావు. కె. వి. ఎస్. సుబ్బారావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం..

## -రైతులు అప్రమత్తంగా ఉండాలి కోసిన ధాన్యం మిల్లులకు తరలించాలి...

## -జాయింట్ కలెక్టర్ నిషాంతి...

**అక్షరవిజేత,అమలాపురం:**

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ఈ నెల 29 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతు లు పంటలు నష్టపోకుండా అప్ర మత్తంగా ఉండాలని జిల్లా జా యింట్ కలెక్టర్ టి. నిషాంతి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రస్తుతం నిలబ డి ఉన్న వరి వంట కోతలు కోయవద్దన్నారు. సాధార ణంగా కోతలు కోసి పనల మీద ఉన్న ధావ్యాన్ని ఉప్పు ద్రావణంతో పిచికారి చేస్తూ మొలకలు రాకుండా, రంగు మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే నూర్చిన ధాన్యాన్ని వెంటనే తమకు నచ్చిన మిల్లులకు తరలించి విక్రయించుకునేలా పౌర సరఫరాల శాఖ పూర్తి సహకారాలు అందిస్తుం దన్నారు. రోడ్లపై అరబెట్టిన ధాన్యాన్ని కూడా మిల్లులకు ట్యాగింగ్ చేయడం జరుగుతుందని వెంటనే మిల్లులకుతరలించాలని ఆమె సూచించారు. రైస్ మిల్లుల వద్ద నియమించిన కస్టొడి యన్ అధికారులు అందు బాటులో ఉండి గోనె సంచులు, హమాలీలు, రవాణా వసతుల విషయంలో రైతులకు ఎటువంటి అసౌక ర్యం కలగకుండా సహకారం అందిస్తారవి చెప్పారు. జిల్లా స్థాయి కమాండ్ కంట్రోల్ రూములో జిల్లా పౌర సరఫ రాల మేనేజర్, పౌరసర ఫరాల అధికారి అందుబాటులో ఉండి రైతులకు అన్ని విధాల సహా య సహకారాలు అందిస్తారని, రైతులు ఎలాంటి ఇబ్బంది



వచ్చినా వెంటనే మండల, జిల్లా స్థాయి. కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేస్తే సమస్యకు పరిష్కార మార్గం చూపుతారన్నారు. అల్లవరం, అమలాపురం, ఐ.పోలవరం మండ లాల్లో వరి సాగు తక్కు వగా ఉన్నదని ఆమె స్పష్టం చేశారు. రైతులు తుఫాన్ బారి నుంచి పంట లను కాపాడుకోవడానికి అన్ని విధాలా కృషి చేయాలని కోరారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**అక్షర విజేత**



శ్రీశైలదేవస్థానం లోక కల్యాణంకోసం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. సాక్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫల దకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించటం జరిగింది.

## విశాఖ ఎయిర్పోర్ట్ లో అత్యంత భయంకరమైన దాయ్ లాండ్ బల్లుల పట్టివేత



అక్షర విజేత గోపాలపట్నం:: అక్రమంగా రవాణా చేస్తున్న అత్యంత భయంకరమైన దాయ్ లాండ్ బల్లులను విశాఖ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు,దాయ్ లాండ్ నుండి విశాఖ వచ్చిన అరుదైన ఆరు బల్లులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు,విశాఖ విమానాశ్రయ అధికారులు ఎయిర్ పోర్ట్ పోలీసులకు పిర్యాదు చేయగా బల్లుల రవాణా పై పోలీసులు కూపీ లాగుతున్నారు.



## కువైట్ వెళ్లి పని చేసుకుంటూ తిరిగిరాని లోకాలకి వెళ్లిన హరినాథ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**అక్షరవిజేత, కొత్తపేట :**



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండల శివారు బొక్కావారి పాలెం గ్రామానికి చెందిన కోనా కుసుమ హరినాథ్ పని నిమిత్తం కువైట్ వెళ్లి గత 2 సంవత్సరాలు గా అక్కడే పని చేసుకుంటూ 12 రోజులక్రితం గుండె పోటు తో మరణించగా ఈ రోజు తన స్వగ్రామానికి తీసుకురావడం తో తమతో నిత్యం మంచిగా వ్యవహరించే వ్యక్తి,ఆపదలో అందుబాటులో ఉండే మనిషి ఇలా తిరిగి రాని లోకాలకు వెళ్ళడం పట్ల స్థానికులు బంధు మిత్రులు శోక తప్త హృదయాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అయితే తమలో ఒకడిగా వ్యవహరించే వ్యక్తిను కోల్పోవడం చాలా బాధాకరం అని ప్రస్తుత ప్రభుత్వం ఆర్థికం గా వెనుబడిన వారి కుటుంబానికి చేయందించి వారి కుటుంబ పోషణకు సహకారం అందించాలి అని కోరారు.



## డుంబిరిగూడ రహదారిలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలి వాహన చోదకుల విజ్ఞప్త

**అక్షర విజేత అరకులోయ.**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు కోడిగడ్డ వంతెన నుండి డుంబ్రిగూడ మండలం అరకు సంత బయలు గ్రామానికి వెళ్లే రహదారిలో ఇరువైపులా తుప్పలు పెరిగిపోయి ఈ రహదారిలో ప్రయాణం సాగించ దానికి ప్రయాణికులు అనేక తిప్పలు పడవలసి వస్తుందని వాహన శోధకులు వాపోతున్నారు. ప్రధానంగా కోడి గడ్డ నుండి అరకు సంత బైలు హైవే జంక్షన్ వరకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ లేకపోవడంతో అటు నుండి వచ్చే వాహనాలు, ఇటు నుండి వెళ్లే వాహనాలు కనిపించక అప్పుడప్పుడు ప్రమాదాలకు గురి కావలసి వస్తుందని వాహన చోదకులు వా పోతున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున ఈ మార్గంలో ప్రయాణం సాగించాలంటే భయ్ పడవలసి వస్తుందని వాహన శోధకులు ఆందోళన చెందుతున్నా రు.



ప్రధానంగా గత కొద్ది రోజులుగా దట్టంగా మంచు కురుస్తుండడం తుప్పలు ఇరువైపులా ఏపుగా పెరిగిపోవడం వలన రహదారి మార్గం కనిపించక అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం కొనసాగించవలసి వస్తుందని వాహనదారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి కోడి గడ్డ నుండి అరకు సంతబయలు ప్రారంభం వరకు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి వాహన శోధకుల కష్టాలకు తెరదించాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్.. వృధాగా పోతున్న నీరు

తాడ్వాయి ములుగు జిల్లా తాడ్వాయి మండలం రంగాపూర్ గ్రామం లోని మిషన్ భగీరథ ట్యాంక్ వద్దగల పైపు పగిలిపోవడంతో మీరు వృధాగా పోతుంది. రంగాపూర్ లో నీటి సమస్య వెంటాడుతున్న, మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్న, సంబంధిత మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యంతో పట్టించుకోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిషన్ భగీరథ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మిషన్ భగీరథ ఏఈ నవీన్ ను వివరణ అడగగా పైప్ లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించి గ్రామంలో నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# పాయకరావుపేట సాక్షి విలేఖరి రాము కుటుంబ సభ్యులను పరామర్శించిన కంబాల, చిక్కాల

అక్షరవిజేత,పాయకరావుపేట.



పాయకరావుపేట మండల సాక్షి విలేఖరి పినపాత్రుని రాము తల్లి పినపాత్రుని అప్పలకొండ (కాసులమ్మ) ఈ నెల 16 న స్వర్గస్తులయ్యారు. మండలంలోని మంగవరంలో బుధవారం రాము కుటుంబ సభ్యులు ఆమె పెద్ద కార్యం నిర్వహించారు. ఈ సంధర్భంగా సాక్షి విలేఖరి రాము మరియు అతని కుటుంబ సభ్యులైన పినపాత్రుని సత్యనారాయణ, పినపాత్రుని నాగ భూషణం, పినపాత్రుని సోమయ్య (చిట్టిబాబు) కుటుంబ సభ్యులను

మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి కంబాల జోగులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ ఛైర్మన్, పాయకరావుపేట మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. పినపాత్రుని అప్పలకొండ (కాసులమ్మ) చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాసాహేబుపేట సర్పంచ్ గెడ్డమూరి శ్రీనివాసరావు (దొంగబాబు), మంగవరం సర్పంచ్ వంగలపూడి రామరావు, పెంటకోట సర్పంచ్ చేపల తాతాజీ, పాయకరావుపేట పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, కట్టా వెంకటరమణ (బాబులు), పెనుమత్స నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేటలో షెటిల్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు...



అక్షరవిజేత,కొత్తపేట:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ వెల్ఫేర్ ఎస్ సీ సొసైటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన షెటిల్ కోర్టును స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయ లక్ష్మి,భాస్క రరావు, ధరణాల రామకృష్ణ, ముద్దీ ఆదినారాయణ, బీర ఇస్సాక్, దేవపాటి వెంకటేశ్వ రరావు, గుబ్బల మూర్తి, నల్ల శ్రీను, అంబటి సత్యనారా యణ, స్టీఫిన్ బాబు, జెక్కల అరుణ్ కుమార్, మోర్త మహాలక్ష్మి,మాకే నరసింహా మూర్తి, వీర జగపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వం కల్పించాలి



## - రాయదుర్గం నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి

అక్షర విజేత డి హిరేహాల్

కణేకల్ మండలం కేంద్రంలోని రోడ్డు ఇరువైపుల కిలోమీటర్ల మేర నిలువ ఉన్న వరి ధాన్యాన్ని రైతులతో కలిసి వరి కలలను రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో రైతు భరోసా కేంద్రం ద్వారా వరి ధాన్యాలు కొనుగోలు జరిగేదిప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

ప్రభుత్వం 2350 రూపాయలు ప్రకటించింది.కానీ అదనంగా బోనస్ 500 ప్రకటించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.దళారులు రైతులను నట్టేట ముంచుతున్నారు అధికారులు పట్టించుకోవడం లేదు.కౌలు రైతులను ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకోవాలి.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులుకార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మండల జేఏసీ ప్రధాన కార్యదర్శి లిఖితపూడి బుజ్జికి అంబేడ్కర్ చిత్రపటం బహుకరణ

అక్షరవిజేత,రాజోలు:

రాజోలు మండల జేఏసీ ప్రధాన కార్యదర్శి లిఖితపూడి బుజ్జికి దళిత చైతన్య వేదిక నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలం తాటిపాక సెంటర్లో బుధవారం దళిత చైతన్య వేదిక నాయకులు నిర్వహించిన ఒక కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటాన్ని లిఖితపూడి బుజ్జికి బహుకరించారు. ఈ సందర్భంగా దళిత చైతన్య వేదిక నాయకులు మట్టా సురేష్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా దళిత సమాజానికి లిఖితపూడి బుజ్జి చేస్తున్న సేవలను కొనసాగింపు చేయ్యడానికి స్ఫూర్తినిచ్చే బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటం బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక నాయకులు బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్, జిల్లెళ్ళ వినోద్ బాబు, మందపాటి మధు, చింతా మధుకుమార్, గోగి మోహన్, మెడబల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణాహుతితో ముగిసిన మావుళ్ళమ్మ మండల దీక్షధరణ





## -జై మాతా .. జైజై మాతా భక్తులు అమ్మవారి స్మరణ...

అక్షరవిజేత,భీమవరం:

జై మాతా .. జైజై మాతా అంటూ మాల ధారణభక్తులు మావుళ్ళమ్మ అమ్మవారిని స్మరిస్తూ దీక్ష విరమణ చేశారు. పౌర్ణమి రోజున చేపట్టిన మావుళ్ళమ్మ అమ్మవారి దీక్షధరణ విరమణ బుధవారం పూర్ణాహుతితో ముగిసింది. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ అధ్వర్యంలో పూర్ణాహుతి నిర్వహించారు. హోరీమ గుండంలో అగ్ని ప్రతిష్టం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నెయ్యి అభిషేకం నిర్వహించారు. ముందుగా మండల దీక్షధరణ చేపట్టిన 400 మంది భక్తులు ఇరుముడులు కట్టుకుని పాదయాత్ర నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి చేసి దీక్ష విరమణ చేశారు. కార్యక్ర మంలో ఆలయ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# తణుకు నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు ఆరి మిల్లి రాధాకృష్ణ మీడియా సమావేశం..

అక్షరవిజేత,తణుకు:

తణుకు నియోజకవర్గంలో పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శాస నసభ్యులు ఆరిమిల్లి రాధా కృష్ణ మీడియా సమావేశం నిర్వహించినారు,ఈ సంద ర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గత వైఎస్ఆ ర్సిపి ప్రభుత్వం ఎస్సీ పథకా లను రద్దుచేసి ఎస్ సి ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు అన్నీ కూడా పక్కతోవ పట్టించి ఆ వర్గానికి ఎంత అన్యాయం చేశారో మనందరికీ తెలిసిన విషయమైనా అన్నారు. ఈరో జు మా కూటమి ప్రభుత్వంలో ఎస్సీలకు సంబంధించి బడ్జెట్ కేటాయించి పంచడం జరిగిం దని అన్నారు. అలాగే బీసీలకు కూడా బడ్జెట్ కేటాయించి వారి కి కూడా వంచడం జరిగింద న్నారు. ముఖ్యంగా ఈ రోజు విద్యకు పెద్దపీట వేస్తూ దాదా పు 30 వేల కోట్ల రూపాయలు విద్యకు బడ్జెట్లో కేటాయింపు జరిగిందని అన్నారు.అలాగే పంచాయతీ రాజు గాని జన వనరుల శాఖకు గాని, ఇరిగే షన్ కి గాని పోలవరం ప్రాజె క్టుకు సంబంధించి బడ్జెట్లో అటాయించడం జరిగిందని అన్నారు. జరిగిన బడ్జెట్ సమావేశాల్లో దాదాపు 21 బిల్లులను ఆమోదించడం జరిగిందని ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలు గా ఆదుకునేలాగా మా ప్రభు త్వం ఉందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గపు పనులు అన్నిటిని కూడా అరికట్టే విధంగా మా ప్రభుత్వం చేస్తుందని అన్నారు. వైఎస్ ఆర్సిపి ప్రభుత్వంలో ల్యాండ్ గ్రాబ్లింగ్ హాలో మనందరికీ తెలుసు అని అన్నారు ప్రభు త్వం చెప్పిన మాట వినకపోతే వారి ఆస్తులను వైఎస్ఆర్సిపి ప్రభుత్వం స్వాధీనపరచు కుందని అన్నారు. ఎవరైతే ఆస్తులను లాక్కొని విధంగా ఉన్నారు వారికి ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి వాటి నుంచి రక్షణ కల్పిస్తున్నామని అన్నారు. శాసనసభలో ఎప్పుడూ లేనివిధంగా అనేక చర్చలు జరిపి ఒక నిర్ణయాత్మకంగా ఈరోజు శాసనసభ సమావేశాలు జరిగినయి అన్నారు. దురదృష్టం ఏమిటంటే మమ్ములను రాష్ట్ర ప్రజలు గెలిపిస్తే నాకు ప్రతిపక్ష హోరీదా ఇవ్వలేదని శాసనసభ సమావేశాలను బహిష్క రించడంజరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి శాసనసభకు రాకుండా ముఖం చాటేసి కేవలం తాడేపల్లి ప్యాలెస్కే పరిమితవ్వడం, 11 మంది శాసనసభ్యులు ఉంటే వారిని కూడా పంపించకుండా శాసనసభను అవమానించారని అన్నారు. ప్రతిపక్ష హోరీదా రాని తీర్పును ప్రజలు ఇస్తే నాకు ప్రతిపక్ష హోరీదా కావాలని అడగడం శాసనసభకు రాకపోవడం జగన్మోహన్ రెడ్డి ఆలోచన ఎలా ఉ న్నది అనేది కూడా అందరికీ తెలిసిందని అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు గారు 23 సీట్లు వచ్చినా గాని అసెంబ్లీకి హాజరైనారని, అలాంటి సమయంలో అతనిని అవమానపరిచారని అయినను మిగిలిన ఎమ్మెల్యేలు అంతా కూడా అసెంబ్లీకి వచ్చారని అన్నారు. కానీ ఈరోజు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు ఎవరు అసెంబ్లీకి రాకుండా మొఖం చాటేసుకొని ఉన్నారని అన్నారు ఇటువంటి పరిస్థితి ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రతిపక్ష నాయకుడు కూడా చేయలేదని అన్నారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అసెంబ్లీకి ఉ న్నటువంటి విలువలను పూర్తిగా తుంగలోకి తొక్కినారు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఈరోజుకు ఆయన ఆలోచనలు ఎలా ఉన్నాయి అంటే మాకు ప్రజలు తీర్పు ఇవ్వకపోయినా మాకు అన్ని ఇచ్చేయాలని ప్రతిపక్ష హోరీదా ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డి అంటున్నారు.అని అన్నా రు.దేశ చరిత్రలో ఏముఖ్యమంత్రి రానటువంటి యూఎస్. ఎఫ్ బి ఐ జగన్మోహన్ రెడ్డి చేసిన అవినీతిని ఈరోజు వెలికి తీసి ఏ విధంగా అవినీతి చేశాడో అనడం ఒక నిదర్శనం



అని అన్నారు, దాదాప 1750 కోట్లు రూపాయలు అవినీ జరిగిందని ఎఫ్ బిఐ రిపోర్ట్ లో క్లియర్గా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆరోజు విద్యుత్ ఒప్పందాలలో సోలార్ విద్యుత ఒప్పందాలలో అదానీ గ్రూప్ త వీరంతా సాగించిందల్లా ఈరోజు ఎఫ్బీఐ కళ్ళకు కట్టినట్టు చెప్తుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తండ్రిని అడ్డుపెట్టుకొని దాదాపు లక్ష కోట్ల సంపాదించి 35. కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడని అంతకుమించి అంతర్జాతీయ స్థాయికి కూడా జగన్మోహన్ రెడ్డి తీసుకెళ్లాడంటే అంత సిగ్గుగా ఉందన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తప్పుడు రాజకీయాలు చేస్తూ ఒక తీరు మచ్చని క్రియేట్ చేసినటువంటి జగన్మోహన్ రెడ్డిని చూసి సిగ్గుపడాలని అన్నారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మోడీ పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోవాలని 2047 విజన్ ద్వారా ఈ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సుపరిపాలన అందించి ఈ రాష్ట్ర అన్ని విధాలుగా ముందుకు పోవా లని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయ కులు పాల్గొనడం జరిగింది.

# పోలవరం నుంచి బియ్య పుతిప్ప వరకు టూరిజం ప్రాజెక్టులు రూ.200 కోట్లతో ప్రతిపాదనలు...



## -పర్యాటకానికి పునరుజ్జీవం టూరిజం హబ్ ఉమ్మడి పశ్చిమ...

అక్షరవిజేత,నరసాపురం:

గోదావరి జిల్లాలు పేరు వినగా నే వర్యాటకులకు గుర్తొచ్చేది.. పచ్చదనం, కేరళ తరహా అం దాలు, గోదావరి పరవళ్లు, పాపికొండలు, ఆధ్యాత్మికంగా నిలిచే ద్వారకా తిరు మల, భీమవరం మావుళ్ళలమ్మ. పేరుపాలెం బీచ్, పశిష్ఠా గోదావరిలో బోటు ప్రయాణాలు, రిసార్ట్స్, తెలుగు రాష్ట్రాల ప్రజలు డిసెంబర్, జనవరి నెలలు వచ్చాయంటే అరకకు అందాలు లేదా గోదావరి జిల్లాల్లో జరిగే కోడిపందాలు తిలకించేందుకు మక్కువ చూపుతుంటారు. రెండు నెలల ముందుగానే రూమ్లలు బుక్ చేసుకుంటారు. జిల్లాకు పర్యాట కంగా ఇంతటి ప్రాధాన్యత ఉన్నది. ఇక సిని మా రంగానికి కూడా పెట్టింది పేరు. రంగస్థలం వంటి ఎన్నో హిట్ సినిమాలు జిల్లాలో చిత్రీకరించినవే. దానికి అనుగుణం గానే రాష్ట్ర విభజన తరువాత అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం టూరిజానికి పెద్ద పీట వేసింది. పోలవరం నుంచి నరసాపురం మండలం బియ్యపుతిప్ప వరకు వర్యాటకంగా అభివృద్ధి చేయాలని వలు ప్రతిపాద నలకు పచ్చజెండా ఊపింది. కొన్ని పసులు చేపట్టింది. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇవన్నీ నిర్వీ ర్యమయ్యాయి. ఐదేళ్లు టూరిజం ఊసే లేదు. ఉన్న రిస్టార్ట్స్ కూడా మూత వడ్డాయి. వర్యాటకంగా జిల్లా వెనుకబడింది. రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాజిల్లా గా పేరుగాంచిన పేరుపాలెం వంటి బీచ్ అంథకా రంగా మారింది, కొత్తగా ఒక్క రిసార్ట్ కూడా ఇక్కడ నోచుకో లేదు. పర్యాటకానికి కూటమి ఊపిరి రాష్ట్ర అభివృద్ధి పర్యా టక రంగంపై కూడా ఆధారపడి ఉందని భావించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే టూరిజానికి పెద్దపీట వేసింది. గతంలో ప్రతిపాదించిన పెండింగ్ ప్రాజెక్టులు, వాటి పురోగతిపై ఆరా తీసింది. తాజాగా సోమవారం ఉపముఖ్యమంత్రి వపన్ కళ్యాణ్ మంత్రులు, ఉ న్నతాధికారులతో టూరిజం అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు ఊపిరిపోయనున్నట్లు వెల్లడించారు. దీంతో మళ్లీ జిల్లా లోని పర్యాటక ప్రదేశాలకుజీవం పోసినట్లైంది. మంగళవారం ఉపముఖ్య మంత్రి ఢిల్లీలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ను కలిసి రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులతో ప్రతిపాదనలు అందించారు దీంతో కేంద్ర సాయంతో టూరిజానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వం యోచిస్తుంది.రూ.200 కోట్లతో ప్రతిపాదనలు రాష్ట్ర విభజన తరువాత అప్పటి చంద్రబాబు ప్రభుత్వం జిల్లాలోని టూరిజం అభివృద్ధికి సుమారు రూ.200 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. వాటిలో పెద్దపీట పేరుపాలెం బీర్కు వేశారు. సుమారు రూ. 16కోట్లతో రిసార్ట్స్ నిర్మాణం, అలాగే 14 ఎకరాల సీఆర్ జెడ్ భూముల్లోప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో రిసార్ట్స్ నిర్మాణం, బీట్కు వెళ్లేందుకు వీలుగా భీమవరం, నరసా పురం నుంచి రహదార్ల అభివృద్ధి వంటి పనులు ఉన్నాయి. ఇవి కాకుండా నరసాపురం వద్ద



బోట్స్ క్లబ్ను ఏర్పాటు చేశారు. ఇది వైసీపీ హయాంలో మూతపడింది. ఇటు ఆచంట, సిద్ధాంతం వద్ద చేపట్టిన రిసార్ట్స్ కూడా మధ్యలో నిలిచిపోయాయి. కొల్లేరులో రూ.100 కోట్లతో ప్రతిపాదించిన కాటేజ్, బోట్ క్లబ్ అభివృద్ధికి నోచుకోలేదు. పట్టిసీమలో 160 ఎకరాల ఇరిగేషన్ స్థలంలో ప్రతిపాదించిన అగ్రీటూరి జం కూడా ముందుకు వెళ్లలేదు. గుంటుపల్లి, బుద్ధాకేవ్స్, పోలంవరం వద్ద రిసార్ట్స్ కూడా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ ప్రతిపాదనలకు మళ్లీ మంచి రోజులువస్తాయన్న ఆశ ఉమ్మడి జిల్లా వాసుల్లో నెల కొంది. ప్రతిపా దనలు సిద్ధంప్రభాకర్రావు, జిల్లా టూరిజం అధికారిజిల్లాలో టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. పోలవరం నుంచి నరసాపురం వరకు ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ఎన్నో ప్రదేశాలు ఉన్నాయి. పేరుపాలెం బీచ్ తో పాటు గోదావరి పరీవాహక ప్రాంతాల్లో రిసార్ట్స్ ఏర్పాటు చేస్తే ఎంతో మంది పర్యాటకులు దేశ నలుమూలల నుంచి విచ్చేస్తారు. రాష్ట్ర విభజన తరువాత సుమారు రూ.200 కోట్లతో ప్రతిపాదనలు తయా రు చేశాం. కొన్ని పనులు ప్రారంభించాం. అయితే వీటిలో చాలా పెండింగ్ పడ్డాయి. మళ్లీ కొత్త ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తు న్నాం

# చదం మరియు వద్రహనూరు గ్రామం నందు పొలం పిలుస్తుంది.






**అక్షర విజేత డి హిరేహల్**

రాయదుర్గం మండల పరిధిలోని చదం మరియు వద్రహనూరు గ్రామం నందు సహాయ వ్యవసాయ సంచాలకులు రాయదుర్గం వారి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు కంది పంటను పరిశీలించడం జరిగినది. ఈ పరిశీలనలో శనగపచ్చ పురుగు మరియు మారుకా మచ్చల పురుగులు ఉధృతిని గమనించడం జరిగినది తదుపరి సమావేశం నందు వీటి నివారణ చర్యల నిమిత్తం పరుగు ఉధృతి గమనించిన వెంటనే ఐదు శాతం పేపర్ నూనెను పిచికారీ చేసుకోవాలని మరియు పురుగు ఉధృతి అధికంగా ఉన్న యెడల నావల్యూరల్ మరియు ఇమామెక్టిన్ బెంజోయేట్ ఒక గ్రామ ఒక లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రబి లో సాగు చేసిన పంటలకు కామన్ సర్వీస్ సెంటర్ లేదా డిజిటల్ అసిస్టెంట్ దగ్గర లేదా పోస్ట్ ఆఫీస్ నందు పంట బీమాకు సంబంధించిన ప్రీమియంను చెల్లించాలని తెలియజేశారు. మరియు ఈ నెల 30వ తేదీన వర్ష సూచన ఉన్నందువలన వరి కోతలను నిలుపుదల చేయాలని మరియు కోసిన ధాన్యాన్ని భద్రపరుచుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆర్ ఎ డి పథకం కింద ఎఫ్ పి ఓ సంఘాల కింద ఉన్న రైతులకు రాయితీ కింద వివిధ రకాల యాంత్రికరణ పరికరాలను మంజూరు చేయడం జరుగుతుందని ఇందులో అత్యధికంగా రెండు లక్షల రూపాయలను రాయితీ వర్తిస్తుందని తెలియజేశారు. అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతుల ప్రీమియం చెల్లించుకోవడానికి డిసెంబర్ 15వ తారీకు చివరి తేదీ అని కూడా తెలియజేశారు. మరియు రబి లో సాగుచేసిన ప్రతి ఒక్క రైతు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి డిజిటల్ పంట నమోదును చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ గారు మరియు మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి రైతు సేవా కేంద్రం సిబ్బంది అధికారి మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులకు మంచి విద్యను అందించి ప్రయోజకులను చేయాలి...

## -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

**అక్షరవిజేత,భీమవరం:**



బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో ఇంటర్మీడియట్ ఫలితాలు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును నిర్దేశించే ఇంటర్మీడియట్ విద్యను అత్యంత నాణ్యతగా అందించాలన్నారు. ఇంటర్మీడియట్ అనంతరం ఏయే కోర్సులను అభ్యసిస్తే, ఏ ఏ ప్రయోజనాలు ఉంటాయో ఇంటర్మీడియట్ నుండే దిశా నిర్దేశం చేయాలన్నారు. పదో తరగతి పాస్ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహించి ఇంటర్మీడియట్ విద్యకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చేరికలను పెంచేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చేలా విద్యను అందించినప్పుడే పేద, మధ్యతరగతి వర్గాలకు ఆర్థికంగా న్యాయం చేసిన వారు అవుతారని, దీనికి అధ్యాపకులు మంచి విద్యను అందించడం ద్వారానే గుర్తింపుకు కృషి చేయాలి అన్నారు. తల్లి లేదా తండ్రి విదేశాలలో పనుల కోసం వెళ్లి విద్యార్థులను సంరక్షకుల వద్ద ఉంచిన వారిని గుర్తించి కళాశాలలో చేర్పించి విద్యను అభ్యసించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్వాలిఫైడ్ అధ్యాపకులు, నాణ్యమైన విద్య, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం మొదలైనవి ఉంటాయనే విషయం ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు సందర్భానుసారంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి వాటిలో వారు పాల్గొనేలా చూడాలన్నారు. విద్యలో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు, ప్రైవేటు కళాశాలలకు దీటుగా పరీక్షా ఫలితాలు అందించా లని ఆదేశించారు. జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, రెండు ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాశాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు, జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలకు మధుర స్మృతులను మిగిల్చేలా ఏర్పాట్లు ఉండాలి...






**-పిటిఎంలపై రేపటినుంచి కార్యాచరణ రూపొందించాలి...**

**-విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దిశానిర్ధేశం...**

**-మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను అత్యంత ప్రతిష్టా త్మకంగా తీసుకొని, మధుర స్మృతులను మిగిల్చేలా ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలి...**

**-విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిదిశానిర్ధేశం...**



**అక్షరవిజేత,భీమవరం:**

బుధవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశమందరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డీఈవో, డిప్యూటీ డిఈఓలు, ఎంఈఓలుతో డిసెంబరు 7న నిర్వహిం చనున్న మెగా పేరెంట్ –టీచర్ సమావేశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలను, కార్యక్రమం షెడ్యూల్‌ను కలెక్టర్ వివరించారు. ఒక చక్కని జ్ఞాపకంలా మిగిలిపోయే విధంగా ఈ సమావేశాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు, ప్రజాప్రతినిధులు, స్ఫూర్తిదాయక వ్యక్తులను, పాఠశాల పూర్వ విద్యార్థులను, పాఠశాల యాజమాన్య కమిటీని, దాతలను దీనిలో భాగస్వాములను చేయాలన్నారు. దీనికోసం రేపటినుంచే పాఠశాలల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి ఎంఈఓల ద్వారా జిల్లా విద్యాశాఖాధికారికి అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కెజిబివిల్లో మొత్తం 1,375 పాఠశాలల్లో ఈ సమావేశాలను నిర్వహించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టును వివరించడంతో పాటు, పాఠశాల అభివృద్ధికి సలహాలు, సూచనలను తీసుకోవాలని చెప్పారు. సమావేశం ఉదయం 9.00 గంటలకు మొదలై, మధ్యాహ్నం 1.00 గంటకు చక్కని శుభదిన భోజనంతో ముగుస్తుందని, నిమిషాలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాల షెడ్యూల్‌ను వివరించారు. విద్యార్థులు తన సృజనాత్మకతతో తయారు చేసిన ఆహ్వాన పత్రాల ద్వారా వారే తమ తల్లితండ్రులను ఈ సమావేశానికి ఆహ్వానించాలని చెప్పారు. ఒక పాఠశాలకు ఒక ప్రజాప్రతినిధిని మాత్రమే ఆహ్వానించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా స్ఫూర్తిదాయకంగా అతిథి ప్రసంగం ఉండేలా చూడాలన్నారు. అలాగే అదే పాఠశాలలో చదివి ఉన్నత స్థానానికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ఈ సమావేశాలకు పిలిచి, వారి విజయగాధలను వివరించి విద్యార్థులను చైతన్యప రచాలని సూచించారు. ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు ఒక్కో పాఠశాలకు అతిథులుగా హాజరు అవుతారని తెలిపారు. ఈ సమావేశాలను సమన్వయంతో, సజావుగా పూర్తి చేసేందుకు, ఎవరి విధులను వారు నిర్వహించేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఆహ్వాన కమిటీ, బడ్జెట్ మరియు పర్చేజ్ కమిటీ, స్కూల్ బ్యూటిఫికేషన్ కమిటీ, ఎన్విరాన్‌మెంట్ సేఫ్టీ కమిటీ, సీటింగ్ ఎరేంజ్‌మెంట్స్ కమిటీ, కల్చరల్ కమిటీ, ఫుడ్ వాటర్ కమిటీ తదితర 12 రకాల కమిటీలను ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు, తల్లితండ్రులతో వేయాలని చెప్పారు. కల్చరల్ కార్యక్ర మాలను నిర్వహించ డంతోపాటు, తల్లితండ్రులకు రంగోలి, టగ్ ఆఫ్ వార్ తదితర పోటీలను నిర్వహించాలని అన్నారు. కార్యక్రమం అనంతరం ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, డాక్యుమెంటేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.బి నారాయణ, ఏపీసి శ్యాంసుం దర్, సీఎంఓ చంద్రశేఖర్, డిప్యూటీ ఈవోలు, ఎంఈఓలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన క్యాండిల్ ర్యాలీ..




**అక్షర విజేత ప్రతినిధి కర్నూల్,**

బాల్య వివాహ విముక్తి భారత్ ప్రచారం లో భాగంగా ఈ రోజు డోన్ పట్టణంలోని కోర్టు భవనం నుండి ప్రధాన రహదారి గుండా పాత బస్టాండ్ లోని గాంధీ సర్కిల్ వరకు డోన్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి తంగమణి, జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ రాహుల్ అంబేద్కర్, ఐసిడిఎస్ ఉద్యోగుల సహకారంతో బాల్య వివాహ నిరోధిక చట్టం, ఫోక్సో చట్టం మీద అవగాహన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అనంతరం బాల్య వివాహాల నిర్మూలన కై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి తంగమని మాట్లాడుతూ.. బాల్య వివాహాల గురించి పాఠశాలలో నేడు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జడ్జి పేర్కొన్నారు. భారతదేశంలో పూర్తిగా బాల్యవివాహాలు నిషేధించే విధంగా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ఆమె అన్నారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన 1098, నెంబర్ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని జడ్జి తెలిపారు. బాల్యవివాహాల వల్ల బాలికలకు విద్య,రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శంషాద్ బేగం, ఐసిడిఎస్ ఉద్యోగులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు మలేషియా వెళ్తున్న క్రీడాకారులకు అభినందలు...



**అక్షరవిజేత,భీమవరం :**

అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు మలేషియా వెళ్తున్న కరాటే బెల్ట్ హోల్డర్ కు అభినందన సత్కార కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం ఎస్ జెజిఎమ్ హైస్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో జూపూడి కళాదర్బార్ ప్రాంగణంలో నిర్వహించారు. క్రీడలతో మానసిక శారీరక శాంతి లభిస్తుందని, బాల్యం నుండి విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎస్ జెజిఏం హైస్కూల్ సెక్రటరీ జూపూడి నాగ దమయంతి అన్నారు. కరాటేలో శిక్షణ పొంది 13 సార్లు దేశంలో అవార్డులు, గోల్డ్ మెడల్స్ సాధించి మలేషియా అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు వెళ్ళటం అభినందనీయమని, ఈ ముగ్గురు బాలికలు మా పాఠశాల విద్యార్థులు కావడం నాకెంతో ఆనందంగా ఉందని అన్నారు. హెడ్ మాస్టర్ డి ధనం, ఉపాధ్యాయులు బి. పద్మావతి, కె ఉమామహేశ్వరి, వి రుక్మిణి, ఎ సాయిరామ్, ఏం లక్ష్మీరత్నం మాట్లాడుతూ మా పాఠశాల క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందని, మలేషియా వెళ్తున్న విద్యార్థులు విద్యలో కూడా ప్రథమ స్థానంలో ఉంటున్నారని వీరిని అభినందించి ఆశీర్వదించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 29 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు మలేషియా దేశంలో అంతర్జాతీయ కరాటే పోటీలకు భీమవరం నుండి అశ్విని, ప్రియ, జెర్సీలు మలేషియాకు బయలుదేరి వెళ్తున్నారని, గత 3 సంవత్సరాలుగా కరాటేలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మెడల్స్ సాధించారని టీం మేనేజర్ నాగేశ్వరరావు శిక్షణలో వీరు అవార్డులు సాధిస్తున్నారని, వీరిలో అశ్విని, ప్రియలు అనాథ బాలికలని తెలిపారు. ఈ బాలికల సంరక్షకులు ఇమ్మాన్యుయేల్ ట్రస్ట్ అధినేత యర్రెస్సుల్ అని, ఎస్ జెజిఎమ్ హైస్కూల్ పాలకవర్గ సభ్యులు ఎమ్. దేవేంద్రనాథ్ (బాబు) లు పాల్గొని క్రీడాకారులని అభినందించారు. అనంతరం నాగ దమయంతి క్రీడాకారులను మెడల్స్ తో సత్కరించారు.

# ఆపదలో ఉన్నవారికి తక్షణమే సమస్యలు పరిష్కారం! మద్దిపాటి వెంకటరాజు



**గోపాలపురం మండలం అక్షర విజేత ,**

గోపాలపురం మండలం పలు గ్రామాల్లో సీఎం సహాయ నిధులు చెక్కులను అందింరు. బుధవారం మండలంలో 6,14,32 సీఎం ఆర్ ఎఫ్ ఫండ్ చెక్కులను గ్రామాల్లో లబ్ధిదారులకు అందజేశారు. భీమోలు గ్రామంలో దోపూ సాని, కి , రూ.25 వేల 166, వాదాలగుంట గ్రామంలో కొడమంచిలి సోమయకి రూ 70300, గుడ్డే గూడెం గ్రామంలో సుంకర శ్రీహరి రు ,2,17300, వేములూరి రామారావు రు, 45000, జగన్నాథపురం గ్రామంలో వెల్లిన, సత్యనారాయణ రు, 1,6,800 , కరకపాడు గ్రామంలో, పంది వెంకట లక్ష్మి రు 25656, కోణాల శ్రీను ,రు 1,23,730, సీఎం సహాయ నిధులు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్యంతో ఉన్నవారికి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారికి ఆపదలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకుంటుందని అన్నారు. వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, వైద్యం చేయించుకోలేని పేద వర్గాల వారికి, ఆరోగ్యశ్రీ తో పాటు , మానవతా దుప్రదంతో, ముఖ్యమంత్రి సహాయ అందించడం అభినందనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రంగుల సత్యనారాయణ ఎడ్లమూడి రమేష్, గద్దె హరిబాబు, కొర్లపాటి రాము, శ్రీధర్, శ్రీనివాసరావు, కంట్రోల్ శ్రీనివాసరావు, నూతంగి దొరబాబు, కోనకం ప్రసాద్ బాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు